# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :బుధవారం 26 మార్చి2025

DIGITAL EDITION


# బటన్‌తో మహిళలకు భద్రత

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వం మహిళలకు మరో గుడ్న్యూస్ చెప్పింది. ఇకపై రాత్రి వేళ క్యాబ్లు, ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణంపై రవాణాశాఖ దృష్టి సారించింది. ముఖ్యంగా ఉద్యోగాలు చేసే మహిళలు..ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా రాత్రిళ్లు కూడా ప్రయాణించేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు ప్రైవేటు ప్రజా రవాణా బస్సులు, క్యాబ్లు, మ్యాక్సీ క్యాబ్లలో 'వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైజ్'లను తప్పనిసరి చేసింది. మహిళలు క్యాబ్ లేదా ప్రైవేట్ బస్సు ఎక్కినప్పుడు ఇబ్బందులు ఎదురైతే.. అందులో ఉండే ఒక్క బటన్ నొక్కితే చాలు.. క్షణాల్లో పోలీసులు ప్రత్యక్షమవుతారు.క్రమంలోనే ట్రాకింగ్ పరికరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని రవాణాశాఖ నిర్ణయించింది. మహిళలకు ఇబ్బందులు ఎదురైనప్పుడు ప్యానిక్ బటన్ నొక్కితే చాలు.. వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్కు అలర్ట్ వెళ్తుంది. దీంతో వెంటనే పోలీసులు.. లొకేషన్ ఆధారంగా వాహనం వద్దకు చేరుకుంటారు. ప్రైవేటు వాహనాలన్నింటిలోనూ వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైజ్లతో పాటు అత్యవసర సమయంలో సమాచారం ఇచ్చేందుకు ప్యానిక్ బటన్ ఉంటుంది. ఈ వాహనాలను పర్యవేక్షించేందుకు రవాణా కమిషనర్ కార్యాలయంలో ఒక ప్రత్యేక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తారు. ప్రతి వాహనం కదలికలు తెలుసుకొనేందుకు వీలుగా అన్ని రకాల ప్రజారవాణా వాహనాలను పోలీస్ కంట్రోల్ రూమ్ అనుసంధానం చేస్తారు.





# డేవిడ్ వార్నర్ కు

## రాజేంద్ర ప్రసాద్ క్షమాపణలు

ప్రజా గొంతుక డెస్క్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నటకిరీటి రాజేద్రప్రసాద్ స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ పై సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్‌ను ఉద్దేశించి, "రేయ్ డేవిడ్, వచ్చి క్రికెట్ ఆడవయ్యా అంటే పుష్ప స్టెప్పులు వేస్తావా, దొంగ ములిలి కొడకా, నువ్వు మామూలోడివి కాదు రోయ్ వార్నరూ" అంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు.ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా స్పందించారు. ఎంతో అనుభవం గల నటుడు స్టార్ క్రికెట్ పై ఇలాంటి కామెంట్స్ చేయడం ఏంటని ఏకిపారేశారు. ఈ నేపథ్యంలో ఈ వివాదానికి చెక్ పెట్టేందుకు నటుడు రాజేంద్రప్రసాద్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ వార్నర్ కు బహిరంగ క్షమాపణలు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింటా వైరల్ గా మారింది.

# ఉద్యోగుల్లో ఆనందం నింపిన చంద్రన్న



ప్రజా గొంతుక డెస్క్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. గతంలో ఉద్యోగులకు వ్యతిరేకంగా ఉన్న నాయకుడిగా ముద్రపడిన చంద్రబాబు, ఇప్పుడు వారిని తనవైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.దీనివల్ల మొన్నటి ఎన్నికల్లో ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు ఇచ్చారు. ఇప్పుడు అదే మద్దతును నిలబెట్టుకోవడానికి, ఉద్యోగుల బకాయిలను విడుదల చేసి వారికి న్యాయం చేస్తున్నారు.జగన్ హయాంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం గొంతెత్తినా, వారిని నిర్లక్ష్యం చేయడమే కాకుండా, నిర్బంధానికి గురిచేశారు. అయితే చంద్రబాబు అధికారంలోకి రాగానే, ఉద్యోగుల సమస్యలపై ఫోకస్ పెట్టి, సంక్రాంతి సందర్భంగా రూ. 1,033 కోట్లు విడుదల చేశారు. తాజాగా రూ. 6,200 కోట్ల నిధులు విడుదల చేయడంతో ఉద్యోగుల ఖాతాల్లో ఈ నిధులు జమ కానున్నాయి.

# కోనోకార్పస్ చెట్లు "తొలగించండి"

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆసక్తికరమైన ఘటన చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, గ్రీన్ కవరేజీని పెంచడానికి తీసుకున్న అడవుల పెంపకం చర్యలపై ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హరితహారం కార్యక్రమం విజయవంతంగా అమలయ్యింది, దీని ద్వారా 10,822 కోట్లు ఖర్చు చేసి 273 మొక్కలు నాటినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో నర్సరీలు, పల్లె వనాలు ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. అలాగే, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో గ్రీన్ కవరేజీ 7 శాతంగా పెరిగిందన్నారు.అయితే, ఈ వ్యాఖ్యలకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రతిస్పందించారు. ఆయన తన వ్యాఖ్యల్లో "హరితహారం కార్యక్రమంలో నాటిన కోనోకార్పస్ చెట్లు ఎక్కడా ఎలాంటి పిట్ట కూడా కూర్చోలేవు. ఇవి ఆక్సిజన్ తీసుకుంటాయి, కానీ అవి కార్బన్-డై-ఆక్సైడ్‌ను విడుదల చేస్తాయి. ఈ చెట్లను అన్ని చోట్ల తొలగించాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను" అని అన్నారు



# ఏప్రిల్ లో మెగా డీఎస్సీ...

ప్రజా గొంతుక డెస్క్ నిరుద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త చెప్పారు. ఏప్రిల్ మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు.జూన్‌లో స్కూళ్ల ప్రారంభం నాటికి కొత్తవారికి పోస్టింగ్‌లు ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు ఈ ప్రకటన చేశారు.16 వేల పోస్టులు భర్తీ..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని యోచిస్తోంది. వాస్తవానికి ఈ నోటిఫికేషన్ మార్చి నెలలోనే విడుదల కావాల్సింది. కానీ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అడ్డంకిగా మారాయి. కోడ్ ముగియగానే మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇస్తామని లోకేష్ వెల్లడించారు. తాజాగా సీఎం చంద్రబాబు కూడా దీనిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు.






# నాకు మంత్రి పదవి ఖాయం...

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం కుదిరినట్లు తెలుస్తోంది. మంత్రుల జాబితా దాదాపు రెడీ అయిపోయింది. ఆ జాబితాకు అధిష్టానం సైతం ఆమోద ముద్ర వేసింది అనేప్రచారం జరుగుతుంది.ఇలాంటి తరుణంలో మంత్రివర్గ విస్తరణలో బెర్త్‌పై ఆశలు పెట్టుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు హోంశాఖ అంటే చాలా ఇష్టమని చెప్పుకొచ్చారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఆయన అసెంబ్లీలోమంత్రివర్గ విస్తరణ అంశంపై మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి వస్తుందనే అనుకుంటున్నా. సామర్థ్యాన్ని బట్టి మంత్రులను ఎంపిక చేయాలి. భువనగిరి పార్లమెంట్ బాధ్యతలు ఇస్తే సమర్థవంతంగా నిర్వహించా. ఏ పదవి వచ్చినా సమర్థవంతంగా నిర్వహిస్తా, ప్రజల పక్షాన నిలబడతా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

# పార్కింగ్ ఫీజుల కొత్త నిబంధనలు

ప్రజా గొంతుక డెస్క్ ఏప్రిల్ 1 నుంచి కొత్త పార్కింగ్ ఫీజు నిబంధనలు అమల్లోకి రానున్నాయి. వాణిజ్య సముదాయాలు, మాల్స్, మల్టీప్లెక్స్‌ల వద్ద ప్రయాణికులకు 30 నిమిషాలు వరకు పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదు.అదేవిధంగా, ఎలాంటి వస్తువులు కొనుగోలు చేసిన బిల్లును చూపించినట్లయితే, 30 నిమిషాలు నుండి 1 గంట వరకు పార్కింగ్ ఫీజు కూడా వసూలు చేయకుండా ఉంటారు.ఇంతేకాదు, సినిమా టికెట్లు లేదా పార్కింగ్ ఫీజు కంటే ఎక్కువ విలువైన వస్తువులు కొనుగోలు చేస్తే, ఆ స్థలంలో గంట కంటే ఎక్కువ సమయం పార్కింగ్ చేసుకోవడానికి ఫీజు విధించబడదు. ఈ నిర్ణయం, పార్కింగ్ చెల్లింపులు ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు తీసుకోవాల్సిన అడుగుగా మారింది.



## చలో హైదరాబాద్ కి తరలి వెల్లిన గ్రామపంచాయతీ కార్మికులు



ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడుతెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్క్ అండ్ యూనియన్ సిఐటియు ట్రెజరీలో నిలిచిన ఆరు నెలల బకాయిలు వేతన నిధులు తక్షణ విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా వలె గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లింపుల కై మార్చ్ 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఏ శాఖలో ఎటువంటి మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని మా పంచాయతీ సిబ్బంది మీదనే పెడితే చాలా ఇబ్బందులు పడుతున్నారు అని స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ ను పరిశీలించాలని ఈ అసెంబ్లీ సెషన్ లో మల్టీపర్పస్ విధానం రద్దు కు నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు కొండయ్య శ్రీనివాస్ నరసయ్య అంజయ్య సరిన్, పంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కి తరలి వెళ్లారు.




## చిన్న కొండూరులో గ్రామీణ పోరు యాత్ర




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ పోరుయాత్ర కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి అంగన్వాడి స్కూల్ వెనక భాగాన మోరి వాటర్ రావడంతో విద్యార్థులు అక్కడున్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఎస్సీ కమిటీ హాల్ స్లాబ్ బోసి వదిలి ఏడు సంవత్సరాలు అవుతున్న దాన్ని గత ప్రభుత్వం మరి ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కమిటీ హాలుకు ఒక ఐదు లక్షల రూపాయలు కేటాయిస్తే కమిటీ హాలు పూర్తవుతుంది గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉన్నది సిసి రోడ్లు నిర్మాణం చేయాలి సిసి రోడ్ల సైడ్ ఏమిటి మట్టి పోయాలి సిసి రోడ్లు వేసి మట్టి పోయడం మర్చిపోయారు గత కాంట్రాక్టర్లు చౌటుప్పల్ నుండి సంగం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించి మూడున్నర సంవత్సరాలు నడుస్తున్న ఇప్పటివరకు రోడ్డు పనులు పూర్తి చేయలేదు ఈ రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు అనేక ప్రమాదాలు జరిగే అవిటి వాళ్ళు పేద మధ్యతరగతి కుటుంబాలు వికలాంగులు అయ్యి జీవనో ఉపాధి కోల్పోతున్నారు ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మండల కార్యదర్శివర్గ సభ్యులు చింతల సుదర్శన్ మండల కమిటీ సభ్యులు చెరుకు లక్ష్మమ్మ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె ఇబ్రహీం చెరుకు రమేష్ ఘర్ష లింగస్వామి ఘర్ష శ్రీకాంత్ తిగ్గుల్ల మల్లయ్య చింతపల్లి నరసింహారెడ్డి ఎలుక రాజు యాదగిరి మాంద్ర కోటయ్య చింతల మధుకొంతం కృష్ణారెడ్డి తిగుళ్ల శెట్టి రాజు చింతల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు



## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్,( మర్రిగూడ ప్రతినిధి పోలే మల్లయ్య): నల్గొండ జిల్లా గట్టుపల్ మండలం నామాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ కార్యక్రమంలో మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టుప్పల్ మండల్ తాసిల్దార్ రాములు పాల్గొని నామాపురం గ్రామానికి చెందిన కడారి శంకరమ్మ ,జాజుల యాదమ్మ , వేముల కళమ్మ, కంచుకట్ల శోభారాణి , కంచుకట్ల నిర్మల , మోర సంతోషలకు ఒక్కొక్కరికి లక్ష 116 రూపాయలను మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పంపిన చెక్కులనుపంపిణీ గట్టుప్పల్ మండల్ తహసిల్దార్ రాములుఅందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామిని జగనాదం ,మండల్ గ్రామ శాఖ అధ్యక్షులు సామల యాదయ్య, చండూర్ మార్కెట్ డైరెక్టర్ బాల్రెడ్డి ,సింగిల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు ,బుచ్చయ్య ,మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ ,రావుల రమేష్ భీమనపల్లి రాములు, మాజీ ఎంపీటీసీ భీమనపల్లి రాములు ,మాజీ ఉపసర్పంచ్ నడ్డి శంకర్ ,వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## చత్తీస్గడ్ వలస కూలీలకు అస్వస్థత

ప్రజా గొంతుక // వాజేడు // పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతూరు పంచాయతీలో గల చింతూరు గ్రామంలో వ్యవసాయ రైతు దగ్గర ఉన్న 12 మంది వలస కూలీలకు నిన్నటి రోజున ఉడికి ఉడకని చికెన్ తినడం వలన అస్వస్థత కు లోనయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పేరూరు వైద్య సిబ్బంది సకాలంలో స్పందించి వారు నివాసం ఉంటున్న ప్రదేశానికి ఒక టీం ను పంపించి వైద్య పరీక్షలు చేసి చికిత్స చేయడం జరిగినది. అలాగే ముందు జాగ్రత్త చర్యగా ప్రతి ఒక్కరికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఇవ్వడం జరిగినది అస్వస్థత కు లోనైన 9 మందిని పీ ఎహె సి కి తరలించి అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి తీవ్రత ఎక్కువగా ఉన్న ఇద్దరికీ చికిత్స చేయుట, ఇద్దరికీ మలేరియా అని నిర్ధారణ అయితే చికిత్స చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వేణుగోపాల్ కృష్ణ,నర్సింగ్ ఆఫీసర్ రమ గారు,హెచ్ ఏ శ్రీను,%నాూ% జయంత్ లాల్,%ాు% అశ్విని %జూఖతీఝఎఆర్% సతీష్ తదితరులు పాల్గొన్నారు

## జానపద కళలను ప్రోత్సహించాలి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం







బండవేలికి చర్ల పరిధిలోని శ్రీ పాంబండ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలా రథయాత్రలో పాల్గొని, ఈ శుభ సందర్భంగా నిర్వహించిన శ్రీ శ్రీ భక్త శిరియాల వీధి నాటకాన్ని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల అధ్యాపకులు రాజు నాయక్, చందర్ ఆధ్వర్యంలో మండల గిరిజన నాయకులు భక్తి రసభావంతో సందర్శించనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించి పోతున్న జానపద కళలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. అదేవిధంగా విధి నాటకాల ద్వారా మానవ ధర్మాన్ని,మన సంస్కృతిని కళ్లకు కట్టే విధంగా చూపించడం శుభపరిణామమని కొనియాడారు. నేడు గ్రామాలలో ప్రత్యేకంగా నిలిచిన పౌరాణిక నాటకాలను ప్రచార సాంప్రదాయాలను హిందూ దర్మం ప్రకారం అందరూ ఆదరించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలూ నాయక్, కేతావత్ లాలు,జాను,డాక్టర్ రాజు, శంకర్,వీధి నాటకం కళాకారులు, తదితరులు ఉన్నారు.



## ఎల్ ఆర్ ఎస్. ప్రక్రియను వేగవంతం చేయాలి.

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. క్రింద చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే అవుట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31 తో ముగిస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు. దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వెనుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి




ప్రజగొంతుల మార్చి 25 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రదినిది దమ్మపెట మండలంలో అర్హులైన వారందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,అర్హులైన అందరికి ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు,ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ.దమ్మపేట లోని కాలనీలలో అనేక మంది నిరుపేదలకు ఉండటానికి ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేక అనేక బాధలు పడుతున్న పట్టించుకునే నాధుడే లేడని ఏ పార్టీ అధికారంలో ఉన్న వారి సమస్యలు పరిష్కరించడం లేదనిఅన్నారు.గత ప్రభుత్వం అందరికీ డబల్ బెడ్ డ్రుమ్ ఇండ్లు స్తామని చెప్పి పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి ఇవ్వలేదని,మల్లారం కాలనీలో నిరు ప్రయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలలో పేదల వేసుకున్న గుడిసెలను దుర్మార్గంగా తొలగించారని తొలగించిన వారికి ఈనాటికీ కూడా ఇళ్ల స్థలాలు చూపించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై ఉన్న ప్రేమ ఏంటో అర్థం అవుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రతి నిరుపేదకు ఉండటానికి ఇల్లు నిర్మించుకోవడానికి ఇడ్ల స్థలం,అందరికీ ఇందిర ఇండ్లు,ఇస్తామని చెప్పి అధికారం లో వచ్చి 15 నెలలు అయినప్పటికీ ఎక్కడ ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన దాఖలాలు లేవని అన్నారు.తక్షణమే మండల రెవెన్యూ అధికారులు స్పందించి మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారి వద్ద నుండి స్వాధీనం చేసుకొని దమ్మపేటలో ఇళ్ల స్థలం లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనియెడల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వాన ఇళ్ల స్థలాలు లేని పేదల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ధర్నా కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పండూరి వీరబాబు,గంగాధర నాగమణి,దాసరి సుజాత,పి జగదీష్,నాగవల్లి,ఎం దుర్గాప్రసాద్,పీ ఝాన్సీ,పి శివ భారతి మరియు కే నాగమణి తదితరులు పాల్గొన్నారు.





## గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న

### ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:25నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం అల్వాల్ పాడ్ గ్రామస్తుల ఆహ్వానమేరకు గంగమ్మ తల్లి జాతరార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొని గ్రామస్థులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి అని ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో పండుగ నిర్వహించుకోవాలని పాడి పంటలతో గ్రామస్తులు వృద్ధి చెందాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల ఎం ఆర్ వో,గ్రామ యువ నాయకులు గుడిపాటి రాంబాబు యాదవ్, రావుల కోటి యాదవ్, సందీప్ యాదవ్,యం పీ టి సి కంటేస్ట్ సైదా నాయక్,గుడిపాటి పెద్ద వెంకన్న యాదవ్, చిన్న మట్టయ్య యాదవ్, లక్ష్మణ్ నాయక్, రాజు యాదవ్, హేమంత్, సాయి, మన్నెం కోటి,రావుల రాము యాదవ్, శేఖర్ గౌడ్, గంగుల అంజి యాదవ్, లింగస్వామి యాదవ్, బోరిగొర్ల శ్రీను గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన

## కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 25 కొండమల్లేపల్లిదేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ గారి ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలోలి సోమవారం %చీ=జు+టా% నిధుల నుంచి సుమారు 30 లక్షల రూపాయలతో చెబడుతున్న సీసీ రోడ్డు పనులను ముఖ్య అతిథిగా విచ్చేసి వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గుండాల కాశయ్య, దాసరి కేశవులు,యాదయ్య,వెంకటయ్య, లక్షమయ్య, సంధ్య, జాన్సీ, వెంకటమ్మ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## సహకారంతో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్,( ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం దామర భీమనపల్లి గ్రామానికి చెందిన పెంబల పవన్ కు 48 వేల రూపాయలు, మలిగిరెడ్డి రజనీకాంత్ రెడ్డికి 19,500 ,శ్రీకాంత్ రెడ్డి కి 8500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం కాంగ్రెస్ మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోడేటి నరసింహ మలిగిరెడ్డి గోపాల్ రెడ్డి మునగాల జగ లు రెడ్డి,జిల్లా శంకర్ ,పాపయ్య, కొండూరు శేఖర్ గుప్తా ,సురేష్ ,గ్రామ పెద్దల సమక్షంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.



## దాడి చేసిన పోలీసులను అరెస్టు చేయాలి

### ఆశా వర్కర్లు అరెస్టు లతో ఉద్యమాలు అపాలేరు

### ఆశా వర్కర్లు కు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజా గొంతుక మార్చి 25 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధినిధిములకలపలపల్లి:రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూస్తే, చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని సెంటర్ లో ప్రధాన రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ కోటి సెంటర్ లో ఆరోగ్యశాఖ కమిషనరేట్ వద్ద ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని చెప్పి ధర్నాలో పాల్గొనకుండా అడ్డుకొని ఆశా వర్కర్లపై మహిళలని చూడకుండా దాడులకు పాల్పడ్డా పోలీసులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రభుత్వం లో అరెస్టులు,నిర్బంధాలు ఉండవని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు కల్పిస్తున్నామని ప్రశ్నించే గొంతులకు స్వేచ్ఛ కల్పిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలల్లో నిజాయితీ లేదని ప్రశ్నించారు.ఆశా వర్కర్ల పై జరిగిన దాడిని ఖండించాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా వ్యాధుల నివారణలో ఆశా వర్కర్లు ప్రధాన ప్రాతినిధ్యం వహిస్తున్న ఆశా వర్కర్లపై దాడిని వ్యతిరేకించాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రమాణ స్వీకారం రోజు ఆయన చెప్పిన మాటలలో ప్రజా పాలన ప్రభుత్వం లో ఎలాంటి అరెస్టులు ఉండవని ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ప్రశ్నించుకోవచ్చని చెప్పి ఆశా వర్కర్లపై దాడి చేయించడం సరైనది కాదని అన్నారు.ఆశా వర్కర్ల పై దౌర్జన్యాలు,దాడులకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు.అసెంబ్లీలో ఆశా వర్కర్ల సమస్యలపై చర్చించి ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించి వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం పిక్సిడ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రమాద బీమా ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.క్వాలిటీతో కూడిన చీరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఆశ వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.అరెస్టు చేసిన ఆశ వర్కర్లను బేసరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి కీసరి జయ,కొర్రి పద్మ,నల్లి సూజత,మేరీ,మీనా,రోసమ్మ, నాగమణి,కమల,జ్యోతి,జయ,శ్యామల,దీనాకుమారి,అన్నపూర్ణ మరియు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.





## ఆపద వస్తే ఆదుకుంటూ

### మాజీ సర్పంచ్ సర్పంచ్ శీను నాయక్.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 25 కొండమల్లేపల్లిదేవరకొండ మండలంలోని మర్రిచెట్టుతండ గ్రామానికి చెందిన బాణావత్ సక్రియ గారు అనారోగ్యం తో ఉదయం దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ నందు అడ్మిట్ అయ్యారు వైద్యులు పరీక్షించి, గుండె, కిడ్నీ తదితర అవయవాలపై ప్రభావం ఉన్నందున మెరుగైన వైద్యం కొరకు పెద్ద హాస్పిటల్ కి తీసుకెళ్లాలని సూచించారు విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ అక్కడికి చేరుకొని వైద్యులతో మాట్లాడి ప్రభుత్వ అంబులెన్స్ (108) కి సమాచారం ఇచ్చి వారికి నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది...అనంతరం నల్గొండ లోని %ణవీుూ% గారికి సమాచారం ఇచ్చి మంచి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## దివ్యాంగులకు వాగ్దానాలు నెరవేర్చండి .

ఎన్నికల ముందు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం బాధాకరం, తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల సమాజం బాధ వ్యక్తం చేస్తున్నారు,



గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 25( ప్రజా గొంతుక ): గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుల సంఘాల అధ్యక్షుడు సద్దెల గోవిందు మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యాంగులకు కొన్ని వాగ్దానాలు చెప్పి, ఎందుకు అమలు చేయడం లేదో అది మాకు చెప్పాలా అన్నారు. కాయ కష్టం చెయ్యలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వం ఎందుకు కలంకరించడం లేదు అన్నారు. ఇందులోభాగంగానియోజకవర్గాలలో ఉండే శాసనసభ్యులు ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఎందుకు దివ్యాంగుల వాగ్దానాల గురించి అమలు చేస్తలేరు అని ఒక్కరు కుడా అడగడం లేదు అన్నారు. దయచేసి ప్రతి ఒక్కరూ దివ్యాంగులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా అసెంబ్లీలో ప్రస్తావన చేస్తారని దివ్యాంగుల సమాజం ఆశిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు రుణపడి ఉంటాం అని గుర్తు చేస్తున్నాం, మా జనాభా 30 లక్షలు పైబడి ఉన్న మన రాష్ట్రంలో దివ్యాంగులు దాదాపుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి 15 లక్షల మంది ఓట్లు వెయ్యలేదా అని దివ్యాంగుల సమాజం అంటున్నారు? మరియు మా వాగ్దానాలు అమలు చేయకపోతే మేము కూడా ధర్నాలకు సిద్ధంగా ఉన్నాము అని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## పేదలందరికీ ఇండస్థలాలు పంపిణీ చేయాలి...సీపీఎం

(ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:25నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు





మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం గతంలో పేదలఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమి నీ వెంటనే పంపిణీ చేయాలనీ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు., సీపీఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి మంగళవారం నిడమనూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం ప్రజా పోరు లో భాగంగా మండలం లో అనేక గ్రామాలలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలోప్రజా సమస్య ల అధ్యన యాత్ర లు నిర్వహించడం జరిగిందనీ వారు తెలిపారు.గతం లో సూరెపల్లి, వేంపాడ్, రేగులగడ్డ,గ్రామాలలో పేదలు సగం డబ్బులు చెల్లించి.. మిగతా సగం ప్రభుత్వం కలిపి ఇండ్ల స్థలాలు కొనుగోలు చేశారాని, పట్టాలు ఇచ్చి వదిలేశారనీ,నేటికీ లే అవుట్ చేసి ప్లాట్ లు పంపిణీ చేయలేదన్నారు. ముకుందాపురంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిలో స్మశాన వాటిక ఏర్పాటు చేశారని, ఎన్నికల ముందు ఆర్భాటంగా పట్టాలు పంపిణీ చేసి తర్వాత పూర్తిగా విస్మరించారని వారన్నారు. గత 25 సంవత్సరాలుగా పేదలను సొంత ఇంటి జాగాకు నోచుకోకుండా చేశారని వెంటనే గతంలో పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులు అందరికి ప్లాట్లు పంపిణీ చేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పేదలను,ప్రజలను సమీకరించి ఆ స్థలాలలో ఎర్రజెండాలు పాతి పేదలకు పంపిణీ చేసి గుడిసెలు వేస్తామని వారు హెచ్చరించారు. మండలంలో అనేక గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైందని, గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని, గ్రామాలలో అంతర్గత రోడ్లు స్థానిక సమస్యలు పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారిన పేదలకు కేటాయించిన ఇళ్లస్థలాలు పంపిణీకి నోచుకోవడం లేదని స్థానిక శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు చొరవ తీసుకొని వెంటనే పంపిణీ చేయాలని వారు కోరారు. ప్రభుత్వం పేదలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అన్నింటినీ అమలు చేసి గ్రామాలలో తాగునీటి సమస్యను, లేకుండా చూడాలని, ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ ఐకెపి సెంటర్లను ప్రారంభించాలని, మండలంలో అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను ప్రారంభించి కనీస వేతనం 600 రూపాయలు తగ్గకుండా చూడాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ జంగాల కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురవయ్య, మలికంటి చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, నల్లబోతు సోమయ్య,వెంపటి మహేష్, నాగరాజు, కొండేటి సైదయ్యలి తదితరులు పాల్గొన్నారు



## మల్దకల్ ఆణిముత్యం నంద కుమార్ కు ఘనంగా సన్మానం

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 25( ప్రజా గొంతుక):స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నేడు జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన దామ వెంకటేశ్వర్లు,పద్మావతి ల కుమారుడు దామ నందకుమార్ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2,3,4 లలో అర్హత సాధించి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా నందకుమార్ ను, ఎన్నో శ్రమలకోర్చి తన కుమారుడిని ఉన్నత స్థాయి కి ఎదిగే వరకు కృషిచేసిన వెంకటేశ్వర్లను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి. సురేష్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ...విద్యార్థినీ విద్యార్థులు ఇటువంటి విజయాలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, వారి తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థులు ,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాకారంచేసుకునేలాకృషిచేయాలని ఫలితం దానంతట అదే వస్తుందని నందకుమార్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల అంటూ ఏమీ తేడా లేకుండా విజయం వైపు కృషి చేయాలనికోరారు.ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు సురేష్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







## ఏఐసీసీ భేటీల ముసాయిదా కమిటీ సభ్యుడిగా

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

అభినందనలు తెలియజేసిన ఉమ్మినేని రమేష్..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

గుజరాత్ రాష్ట్ర0 లోని అహ్మదాబాద్ లో ఏప్రిల్ 8,9 తేదిల్లో నిర్వహించబోయే ఏఐసీసీ సమావేశాలకు కాంగ్రెస్ అధిష్టానం ముసాయిదా కమిటీని నియమించింది..ఈ కమిటీ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి అదిష్టానం అవకాశం కల్పించడం పట్ల యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు రమేష్ హర్షం వ్యక్తం చేస్తు..భట్టి విక్రమార్క కి అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ హామీ ఏమైంది.సీఐటీయూ...




గద్వాల జిల్లా ప్రతిని ధిమార్చి 25( ప్రజా గొంతుక):తెలంగాణరాష్ట్రంలోప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏడవ హామీ ఏమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుమంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వైయస్సార్ చౌరస్తా లో నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం ఇస్తామనిహామీఇచ్చారనిఅన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మార్చి 24 న చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు పిలుపు ఇచ్చారని అన్నారు.ప్రభుత్వం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా 23 తేదీ నుంచే అర్థ రాత్రి ఆశా వర్కర్లను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని, చివరికి ఆశా కార్యకర్తల కుటుంబ సభ్యులను వదలకుండా ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. చలో అసెంబ్లీ సందర్భంగా మహిళలు అని చూడకుండా కర్కశంగా వ్యవహరిస్తూ పురుష పోలీసులు అరెస్టు చేశారని విమర్శించారు అరెస్టు చేసిన ఆశాలను సైతం కొన్ని చోట్ల పోలీసు స్టేషన్ కు తరలించకుండ వాహనాలలో నుంచి మధ్యలోనే ఆశాలని వదిలి వేశారని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పోరాడుతున్న మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు తెలంగాణరాష్ట్రంలోప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ప్రజలు కార్మికుల హక్కుల పరిరక్షణకు హామీగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం తన భూస్వామ్య విధానాలను కొనసాగిస్తూ ఉద్యమాలను నిరంకుశంగా అణచి వేస్తున్నదని విమర్శించారు.నేటి నిరసన కార్యక్రమాలు సైతం చేయకుండా పలు మండలాల్లో ఆశా వర్కర్లను అడ్డుకోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో అశాలకు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని లేని పక్షంలో దీర్ఘ కాలం ఉద్యమాలకు సిద్దమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ,సునీత ఉపాధ్యక్షులు, నాగ, ప్రమీల,ఆశాలు పద్మ,కవిత, శ్రీదేవి,రేణుక పేరు నరసింహులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రాయితీలు కాదు.!! సంస్కరణలు తేవాలి,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి25( ప్రజా గొంతుక): ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చేది రాయితీలు కాదని, సంస్కరణలు తీసుకురావాలని గద్వాల జిల్లా జర్నలిస్ట్ రామాంజనేయులు అన్నారు. మంగళవారం రామాంజనేయులుమాట్లాడుతూ...దేశంలో,రాష్ట్రంలో,జర్నలిస్టులకు ప్రభుత్వం సంస్కరణలు తీసుకురావాలని, అందులో ముఖ్యంగా విలేకరులకు గ్రామస్థాయి



నుండిరాష్ట్ర,కేంద్ర స్థాయివరకుభద్రతకల్పించాలని,అలవెన్స్, గౌరవేతానం, అందించి, ప్రభుత్వ పథకాలలో జర్నలిస్టులకు మొదటి ప్రధాన్యత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు జరుగుతాయో, అదే విధంగా జర్నలిస్టులను కూడా మండల స్థాయి నుండి నియోజకవర్గ జిల్లా రాష్ట్ర సాయి వరకు బదిలీ చేయాలని, సమాజంలో జరిగే చెడు పైన సంపూర్ణమైన సమాచారం సేకరించి వార్తలు రాసే పాత్రికేయులకుసర్టిఫికెట్లు, గుర్తింపుకార్డులు,అందించాలన్నారు. రాష్ట్రమైన దేశమైన అభివృద్ధి చెందాలంటే సమాజంలో కీలకమైన పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు పోషిస్తున్న విషయాన్ని గుర్తించాలని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు,అయిన ఈ సొసైటీలో అభివృద్ధి విషయాలలో కానీ క్రమంగా పనిచేయకపోతే సృజనాత్మకత వెలికి తీసేది జర్నలిస్టులు వారికి భద్రత కరువైందని ప్రభుత్వాలు జర్నలిస్టుల అందరికీ భద్రత కల్పించాలి అన్నారు.

# శుద్ధ జలం అందించే ఉద్దేశంతోనే ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు

### సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే 14 కోట్ల నిధులు
### రాయికల్ మంచినీటి పథకానికి 4.97 కోట్లు
### నెల రోజుల్లో ప్రజలకు శుద్ధ జలం అందించాలి
### కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు శుద్ధ జలం అందించే ఉద్దేశంతోనే ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు 14 కోట్ల నిధులు మంజూరు చేశారని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకం మరమ్మత్తు పనులను ఇరిగేషన్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం రాయికల్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వం తలపెట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నీరు సరఫరా చేస్తామని ప్రకటించినప్పటికీ నీరు అందలేదన్నారు.డబ్బా నుండి వచ్చే నీరు సుమారు 40 కిలోమీటర్లు ఉండగా 20 కిలోమీటర్లు పైగ నీటి సరఫరాతో క్లోరినేషన్ కోల్పోయి వచ్చిన నీరు శుద్ధ జలం ఎలా అవుతుందన్నారు.జగిత్యాల్ నియోజకవర్గ పరిధిలో రాయికల్,బీర్పూర్,జగిత్యాల్ మండలం పొలాస ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకం పునరుద్ధరణకు సి పి డబ్ల్యూ ఎస్ నిధుల నుండి రూ.14 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని అందులో భాగంగానే రాయికల్ ఫిల్టర్ బెడ్ కు రూ.4.97 కోట్లు నిధులు మంజూరు తో మరమ్మత్తు పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో అలం క్లోరినేషన్ నీటి సరఫరా అమల్లో ఉండేదని ప్రస్తుతం ఫిల్టర్ షాన్, ఫిల్టర్ గ్యాస్ క్లోరినేషన్ పద్ధతిలో శుద్ధ జలాన్ని నెల రోజుల్లో అందించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.రాయికల్ పట్టణంలోని 9,10,11. వార్డుల్లో నీటి కొరత తీర్చేందుకు పైప్ లైన్, బూస్టర్ పంపు, టాంకర్స్,బోర్ వెల్ ద్వారా త్రాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అమృత్ పథకం అమలకు రాయికల్ పట్టణంలో స్థల సేకరణ చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాయికల్ పట్టణంలో 4 వాటర్ ట్యాంకులు ఉన్నాయని ఫిల్టర్ బెడ్ నుండి వాటర్ ట్యాంకులకు నీరు చేరేందుకు కొత్త పైప్ లైన్ కనెక్షన్ చేపట్టాలన్నారు.సమయం వృధా కాకుండా పాత పైప్ లైన్ ద్వారా రా వాటర్ పంపి మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్,ఇరిగేషన్ డి ఈ జలంధర్ రెడ్డి,ఏఈ లు ప్రసాద్, దీపక్,చంద్రకాంత్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,షాకీర్,నరేష్,రమేష్, గంగారెడ్డి, రాకేష్ నాయక్, రాజేష్,గుమ్మడి సంతోష్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.




# అనాధ పిల్లల కోసం ఎయిర్ కూలర్ బహుకరించిన మన స్వచ్ఛంద సంస్థ

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట వరంగల్, తిమ్మాపూర్ క్రాస్ లో గల న్యూ లైఫ్ అనాధ ఆశ్రమంలోని చిన్నారుల కోసం వేసవి కాలం మొదలవడంతో ఎండలు తీవ్రత రోజు రోజుకి పెరుగుతుండడంతో మనం స్వచ్ఛంద సంస్థ వారు 10,000/- రూపాయల విలువగల ఎయిర్ కూలర్ ని బహుకరించారు. ఎండ తీవ్రత రోజు రోజుకి పెరగడంతో చిన్నారులు తల్లడిల్లి పోతున్నారని తెలిసి "మనం స్వచ్ఛంద సంస్థ" సభ్యుడు బండి శ్రవణ్ కుమార్ సహకారంతో మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ ఎయిర్ కూలర్ ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మనం అందరం ఇళ్లల్లో కుటుంబ సభ్యులతో ఎయిర్ కూలర్ల చల్లదనంతో ఏసీల చల్లదనంతో సేద తీరుతూ ఉంటే చిన్నారులు ఎండ తాపానికి అలమటిస్తున్నారని తెలిసి వారికి ఉపశమనం కలిగించడానికి 10,000/- రూపాయల విలువగల ఎయిర్ కూలర్ ని అందిఇవ్వడం జరిగిందని తెలియచేసారు. సమాజ హితం కోసం దాతలు ఎవరైనా ముందుకు వచ్చి అనాధ పిల్లల్ని ఆదుకోవాల్సిందిగా కోరినారు. న్యూ లైఫ్ సొసైటీ లోని పిల్లలు ఆనందం వ్యక్తం చేస్తూ తమకి ఎయిర్ కూలర్ ని బహూకరించినందుకు చాలా సంతోషంగా ఉందని మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ కి మరియు బండి శ్రవణ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోళ్ళ రాజేందర్ ప్రసాద్ తో పాటు రుద్రోజు నాగరాజు, సిల్వేరి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మధిర స్విమింగ్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు బనగండ్లపాటి వెంకట రామ మూర్తి కనకదుర్గ పెళ్లిరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు మహెూన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట రామ్మూర్తి కనకదుర్గ వారి కుమార్తె లక్ష్మి ప్రణతి పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం.



గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి25గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని చెర్ల గార్లపాడులోతల్లిదండ్రులు కోల్పోవడంతో ముగ్గురు అనాధలుగా మారిన పిల్లలకు అయిజ మండలం యపదిన్ని గ్రామా యపదిన్నె. జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ 2011-2012. పదవ తరగతి బ్యాచ్ మిత్రులు 10500 రూపాయలు జమచేసి,చెర్ల గార్లపాడు గ్రామానికి వెల్లి దకేశ్, రామాంజనేయులు అందజేశారు.



# ప్రజలను మోసం చేయడానికే కొత్త నినాదాలు,

### స్థానిక ఎన్నికల కోసమే రాజీవ్ యువ వికాసం,
### -బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 25 అల్లంపూర్ నియోజకవర్గం లో ని ఇటిక్యాల మండల కేంద్రంలో డిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు ఆ చెప్పు రాంబాబు మాట్లాడుతూ ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ కొత్త నినాదాలు తెరపైకి తీసుకొస్తుందని ఆయన అన్నారు.మంగళవారం ఆయన ఇటిక్యాల మండల కేంద్రంలో కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన కాంగ్రెస్ నేడు జై భీమ్ నినాదంతో దళితులను మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. రెండు ఓట్ల విధానాన్ని వ్యతిరేకించింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. కాకా కలేల్కర్ కమిషన్ ను అవమానించి, వ్యతిరేకించిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మండల్ కమిషన్ కు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ సంస్థతో చేతులు కలిపి బీసీల రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్.. నేడు జై సంవిధాన్ నినాదం పేరుతో మరోసారి బీసీలను మోసం చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని రాయకుండా అడుగడుగునా అడ్డుపడిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయేనని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాజీవ్ యువ వికాసంను తీసుకొచ్చిందన్నారు. ప్రజలను ఆకర్షించడానికి మాత్రమే సంక్షేమ పథకాలను పదే పదే గుర్తు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ ప్రజలు కాంగ్రెస్, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అప్రమత్తంగా ఉండాలని సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు, బాబులు తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ వార్డెన్ ఉద్యోగం సాధించిన యువకుడు

గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 25( ప్రజా గొంతుక ):
గత వారం విడుదలైన గ్రూప్ 3 పోస్టుల్లో వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా ఉద్యోగం సాధించిన మిట్టదొడ్డి గ్రామానికి చెందిన తెలుగు రమేష్.ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామ పంచాయితీలో సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో ఘనంగా రమేష్ తో పాటు తన ఎదుగుదలకు కారకురాలైన తన తల్లికి కూడా సన్మానం చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మాలాంటి ఉద్యోగాలు సాధించిన వారిని చూపించైనా, మీ పిల్లలకు చదువు మీద శ్రద్ధ పెరిగేలా చేయండి, నాలాంటి వాళ్ళు చాలా మంది మన ఊరిలో తయారు కావాలని కోరుకున్నారు.. నాకు గ్రూప్ 1 ఉద్యోగం సాధించాలని ఆశ కొద్దిలో మిస్ అయింది. ఈ ఉద్యోగం సాధించినందుకు కూడా సంతోషంగానే ఉంది. కష్టపడి ఇష్టంతో చదివితేనే ఉద్యోగాలు సాధించుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,గ్రామ పంచాయితీ అధికారులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు





## ఆశా లను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలి

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చి 25)పాపన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రహదారి పై ఆశ కార్యకర్తలు మంగళవారం ధర్నా చేశారు.ప్రభుత్వం తమకి రూ.18 వేల వేతనం నిర్ణయించి అమలు చేయాలని కోరారు.ఏఎన్ఎం శిక్షణ పూర్తయిన వారికి ప్రమోషన్ ఇవ్వాలన్నారు.ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వ ఉద్యోగులు గా ఆశ లను గుర్తించాలని అన్నారు.ఇందులో భాగంగా ఆశ కార్యకర్తలు సుమలత,సునీత,శోభ,దుర్గ,సుశీల,వాణి,నవనీత,సక్కుబాయి,దివ్య,భాగ్యలక్ష్మీ,కవిత,సబితా,శోభ తదితరులు ఉన్నారు.




## సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసిన
## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు సారధ్యంలో దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు ఆధ్వర్యంలో రేకంపల్లి గ్రామానికి చెందిన ఇజ్జగిరి రాంబాబు 60000? ఇమ్మడి కుమారస్వామి 60000? సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి గొప్పల నరసింహ స్వామి ఆశాల ఐలయ్య వలిగ సురేష్ సోమిడి బిక్షపతి పింగిలి రవి ఆ సాలా రవి వలిగే రాజేశ్వరావు కట్టయ్య రాజు రాజాలు జనార్ధన్ రాజేష్ యూత్ ప్రెసిడెంట్ పొన్నం మమ్ముటి మహబూబ్ మంద అజయ్ కొలుగూరి సుమంత్ తదితరులు పాల్గొన్నారు




## సమాన పనికి సమాన వేతనం ఇవ్వండి.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 25 (ప్రజా గొంతుక ):రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివో ఏలు సిఐటియు ఆధ్వర్యంలో సెర్ఫ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం తలపెట్టిన వి ఓ ఏ లను ముందస్తుగా రాజోలి మండల వి ఓ ఏ లను అరెస్ట్ చేసి మండల పోలీస్ స్టేషన్కుమంగళవారంతరలించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, ఉద్యోగ భరోసా ఇవ్వాలని మండల అధ్యక్షుడు రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో.. ఏవోలు శేఖర్, కృష్ణయ్య, తిమ్మరాజు, రమేష్, సుధీర్, రాజీయా బేగం లు ఉన్నారు.

## మెడికల్ క్యాంపు నిర్వహించిన
## యు.ఎఫ్.డబ్ల్యూ.సి.ఎం.జి.ఎ.హాస్పిటల్
# డాక్టర్.ఎం.యశస్విని

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్(పీ.పీ యూనిట్)వారి ఆధ్వర్యంలో వరంగల్ ఆటోనగర్ లోని జువెనైల్ వెల్ఫేర్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ లో మెడికల్ క్యాంపు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేసిన డాక్టర్.ఎం.యశస్విని.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్.ఎం.యశస్విని



విద్యార్థులందరికి మెడికల్ చెకప్ చేశారు.డాక్టర్ యశస్విని మాట్లాడుతూ....వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలి,వేడి ఆహారం తీసుకోవాలని,ముఖ్యంగా గుడ్లు,పాలు,బ్రెడ్ మొదలైనవి తీసుకుంటే ఆరోగ్యం ఉంటుందని స్టూడెంట్స్ కు తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సూపర్డెంట్ శ్రీదేవి,ఎం.జి.ఎం.(పీ.పీ యూనిట్)హెచ్.వీ.నర్మద,రామ రాజేష్ ఖన్నా,ఆశా కార్యకర్త నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# హామీ ఇచ్చారు మాట తప్పారు




ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్హైదరాబాదులో బిజెపి శాసనసభ ఫ్లోర్ లీడర్ ఆలేటి మహేశ్వర్ రెడ్డి ని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో త్రిబుల్ ఆర్ బాధిత రైతులు కలిసి త్రిబుల్ ఆర్ నార్త్ సైడ్ అలైన్మెంట్ ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్లకు బదులుగా 40 కిలోమీటర్లు తీసుకోవాలని,28 కిలోమీటర్ తీసుకోవడం వలన మున్సిపాలిటీలు హెచ్ఎండి లేఔట్లువిడిపోతున్నాయని ఎలాంటినిరసనలేని దక్షిణ ప్రాంతంలో కాంగ్రెస్ నాయకుల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఓఆర్ఆర్ 45-50 కిలోమీటర్లకి మార్చుకుంటున్నారని, 20% కూడా భూ సేకరణ చేయకుండానే 94% భూ సేకరణ అయిందని కేంద్రానికి తప్పుడు సమాచారం ఇచ్చి టెండర్లను పిలిచారని,ఎంపీ ఎలక్షన్ల సందర్భంగా ప్రియాంక గాంధీ భువనగిరి సభలో త్రిబుల్ ఆర్ సమస్య ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వం అశాస్త్రీయంగా అలైన్మెంట్ చేసిందని,కాంగ్రెస్ అభ్యర్థినీ ఎంపీ గా గెలిపిస్తే అలైన్మెంట్ ని మార్పిస్తామని మరియు ఎమ్మెల్యే ఎలక్షన్ల సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భూనిర్వాసిత రైతులకు మమ్మల్ని గెలిపిస్తే అలైన్మెంట్ మారిపిస్తామని హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత మాట తప్పి ముఖం చాటేస్తున్నారని, చిట్యాల,చౌటుప్పల నుండి రామన్నపేట,వలిగొండ, బోనగిరి ,గజ్వేల్, సంగారెడ్డి వరకి ప్రపోజ్డ్ ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ కి 5 కిలోమీటర్ల దగ్గరలో ఇప్పటికే ఉన్న 100 ఫీట్ల ఎన్ హెచ్161 ఏ ఏ రోడ్డు ఉండగా టోల్ ఫీజులు కట్టి త్రిబుల్ ఆర్ రోడ్డుని వాహనదారులు ఎక్కే పరిస్థితి ఉండదని ఎన్ హెచ్ 161 ఏ ఏ రోడ్డుని డెవలప్ చేసుకుంటే సరిపోతుందనీ, రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి దక్షిణభాగం ఏ విధంగా ఉందో ఉత్తరభాగం కూడా అదే విధంగా 28 కిలోమీటర్లకు బదులుగా 40 కిలోమీటర్ల కి అలైన్మెంట్ చేయాలని, తప్పుడు టెండర్లను విరమించుకోవాలని అసెంబ్లీలో చర్చ జరపాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తదుపరి ఆలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భూ నిర్వాసిత ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి, భూ నిర్వాసితులు దబ్బేటి రాములు గౌడ్,జాల వెంకటేష్ యాదవ్,బోరం ప్రకాశ్ రెడ్డి,సందగల మల్లేష్ గౌడ్,బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నాగెల్లి దశరథ గౌడ్,ఏసి రెడ్డి దామోదర్ రెడ్డి,చింతల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# తోపుడుబండ్ల వారికి న్యాయం చేయాలి.

### ఇంటిగ్రేట్ మార్కెట్ ను పూర్తిచేసి చిరు వ్యాపారులకు అప్పజెప్పాలి
### సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపాలిటీలో హైవే విస్తరణలో భాగంగా సర్వీస్ రోడ్ లో ఉన్న తోపుడు బండ్లు.పండ్లు. పూలు కూరగాయలు అమ్ముకునే వారు చెప్పులు కుట్టుకునే వారు.కొబ్బరి బోండాలు అమ్ముకునేవారు.మిర్చి బండి. తమలపాకులు అమ్ముకునే వారు వందల కుటుంబాలు వీదినపడ్డాయని ఈ చిరు వ్యాపారస్తులకు ఇంటిగ్రేట్ మార్కెట్ ను పూర్తిచేసి అప్పజెప్పాలని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి డిమాండ్ చేశారు. మంగళవారం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరుబాటలో భాగంగా 20 వార్డుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. సర్వేలో భాగంగా తోపుడుబండ్ల నడుపుకునే వాళ్లు చిరు వ్యాపారస్తులు సమస్యలు చెప్పుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం తంగడిపల్లి రోడ్డులో గల ఫారెస్ట్ లో కొంత స్థలాన్ని ఇంటిగ్రేట్ మార్కెట్ గా శంకుస్థాపన చేసి అందులో చిరు వ్యాపారస్తులకు అన్ని వసతులతో భవనాన్ని నిర్మాణానికి ప్రారంభించి అసంపూర్తిగా పనులు మధ్యలో ఆగిపోవడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మార్కెట్ ను పూర్తిచేసి తోపుడు బండ్లు. చిరు వ్యాపారస్తులకు అందివ్వాలని కోరారు.ఈ సమావేశానికి నాయకులు బత్తుల దాసు.బాబండ్లపల్లి స్వామి ఆకుల ధర్మయ్య. పర్నిధర్మారెడ్డి.బాతరాజు దశరథ బొడ్డు అంజిరెడ్డి. చికూరు ఈ దయ.సప్పిడి శ్రీనివాసరెడ్డి.చిలువేరు జంగయ్య.కృష్ణ.మోగుదాల రాములు తదితరులు పాల్గొనడం జరిగింది.



## వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయుసి
# గౌరవ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):నేషనల్ హెల్త్ మిషన్ స్క్%శీ% లో గత మూడు సంవత్సరాల నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థాయిలో ప్రజా నీకానికి వైద్య సేవలు అందిస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్(ఎం.ఎల్.హెచ్.పి.)లకు రూపాయలు నెలకు 44 వేల వేతనం తోపాటు ఉద్యోగ భద్రతను కల్పించాలని (ఏఐటీయూసీ)యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ ఆధ్వర్యంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.మనోహర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ ఉద్యోగులకు కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు అమలు చేయకుండా అతి తక్కువ జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.డ్యూటీ చార్ట్ ప్రకారం విధులు చేయించకుండా అనేక రకాల క్రింది స్థాయి పనులను వారిపై రుద్దుతూ పని భారాన్ని పెంచటం అన్యాయమని ఆయన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.నర్సింగ్ ఆఫీసర్స్ విద్యార్హతతో,డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక చేయబడినటువంటి ఎం.ఎల్.హెచ్.పి.ఉద్యోగులకు కనీస వేతనం రూ.44 వేలు ఇవ్వవలసి ఉండగా కేవలం 29 వేల 900 మాత్రమే జీతం చెల్లిస్తూ అధిక పనిభారాన్ని వారిపై మోపుతూ అన్ని స్థాయిలో పనులు వారితో చేయించుకోవడం అన్యాయమన్నారు.ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న మాదిరి మన రాష్ట్రంలో కూడా ఎన్హెచ్ఎంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఐదు శాతం పర్ఫా ర్మెన్స్ బేసిడ్ ఇన్సెంటివ్స్ ఇవ్వాలని,టాబ్స్,రెంట్,కరెంట్ బిల్లు,వాటర్ బిల్లు,బిల్స్ ఇవ్వలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరవాధ్యక్షులుగా ఎం.డీ ఇమ్రాన్,ఎం.ఎల్. హెచ్.పి యాదాద్రి జిల్లా అధ్యక్షురాలు బి.విజయ,ఉపాధ్యక్షులుగా చైతన్య,లావణ్య,ప్రధాన కార్యదర్శి పార్వతి మరియు ఎం.జోష్నా,సహాయ కార్యదర్శి లు అనూష,అన్నపూర్ణ కోశాధికారిగా జ్యోతి,మరియు ఎం.ఎల్.హెచ్.పి.లు శిరీష ,దివ్య,పర్ణతి,అశ్విని తదితరులను పాల్గొన్నారు.అనంతరం బిఎఫ్ హెచ్ ఓ డాక్టర్ మనోహర్ ను(ఎం.ఎల్.హెచ్.పి)లు శాలువాతో సన్మానం చేసి పూల మొక్కను ఇవ్వడం జరిగింది.




## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి...

### టిఎన్ఎస్ఎఫ్ మోడల్ ఎంసెట్,నీట్ ఎంట్రెన్స్ విజేతలకు బహుమతుల ప్రదానం..

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా కేంద్రం లోతెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ మరియు విఆర్ కె అకాడమీ ఆధ్వర్యంలోమోడల్ ఎంసెట్, నీట్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన టి ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని వాటిని సాధించుకోవడానికి సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు.నిరాశ దరిచేరకూడదని కష్టపడితే ఎంతటి విజయమైన దక్కుతుందని అన్నారు.ప్రస్తుతం అన్ని రంగాల్లో పోటీ పెరిగిపోయిందని ఆ పోటీలో నిలబడాలంటే సరియైన శిక్షణ అవసరమని సూచించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ జైపాల్ రెడ్డి కి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ తరపున కృతజతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్కే విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి సహకరించామని అన్నారు.విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంస ప్రశంస పత్రాలతో అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విఆర్ కె అకాడమి ప్రోగ్రాం ఇన్చార్జి జలిగామ శ్రీకాంత్,సమన్వయ కర్త నవీన్,ఎస్ఆర్ కె ప్రిన్సిపాల్ దత్తాద్రి,జూనియర్ ప్రిన్సిపాల్ నరేష్అధ్యాపకబృందంశంకర్,మల్లేష్,ధర్మపురి,శేఖర్,రంగనాయకులు,మహేష్,మహేందర్,వంధు,నవీన్ లు పాల్గొనడం జరిగింది.

## పీహెచ్ సీ,కస్తూరిబాగాంధీ
# పాఠశాలనుకలెక్టర్ పరిశీలన.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 25:మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శివంపేట మండలంలో



దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు.ప్రతి నెలా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాల పై వివరాలు. కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ దవాఖానాలలో ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలి అన్నారు. గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు.విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందని తెలిపారు ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయం మున్సిపల్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఆశాల పట్ల ప్రభుత్వా నిర్బంధాన్ని ఆపాలి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):రాష్ట్ర ప్రభుత్వం తమకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్ వేతనం రూ 18 వేలు చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,ఎఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశాలకు పదోన్నతులు కల్పించాలని,ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాదు కార్యక్రమానికి బయలుదేరిన ఆశాలను అర్ధరాత్రుల్లు అరెస్టు చేయడం,గృహనిర్భందించడాన్ని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి,వరంగల్ సిఐటియు జిల్లా సెక్రటరీ ముక్కెర రామస్వామిలు తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాసు మాధవి,ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ఆశా కార్మికులు ఫిక్స్ వేతనం,పని భద్రత,రిటైర్మెంట్ బెనిఫిట్స్,పనిభారం తగ్గించాలన

## "బీసీ గురుకులలో బ్యాగ్ లాగ్ సీట్లకు ధరఖాస్తు"

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్మహాత్మ జ్యోతిబాఫూలే గురుకుల పాఠశాల, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న 6,7,8,9వ తరగతుల సీట్లను భర్తీ చేయడానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంజేపీ గురుకుల పాఠశాల, ఎఫ్.ఏ.సీ ప్రిన్సిపాల్ జంగం నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. %ఱఱఱ.ఎబజూఎఎఱశీవఱ.వశ్రీఱఅఱఱఱ.శ్రీఱ.ఆఱ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. 6,7,8,9వ తరగతుల, ఇంగ్లీష్ మీడియంలో మొత్తం 6,832 బ్యాగ్ లాక్ ఉన్నాయని అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష వచ్చే నెలలో 20-04-2025 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని అన్నారు.

## 6 గ్యారంటీలు అమలు చేసే వరకు బిజెపి ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీల తో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 15 నెలలు గడిచింది.ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలు నెరవేర్చేనందున చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం అల్లాపురం మరియు పెద్ద కొండూరు గ్రామాలలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించడం జరిగింది.ఈ దరఖాస్తు లను మండల రెవెన్యూ అధికారులకు,ఆర్డిఓ, మరియు జిల్లా కలెక్టర్ కి అందించడం జరుగుతుంది.ఈ పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది . ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన ప్రజల నుండి మంచి స్పందన రావడం జరిగింది ఈ కార్యక్రమంలో దూడల భిక్షం గౌడ్ యాదయ్య చినుకుని మల్లేశం యాదవ్ కంది లక్ష్మారెడ్డి రమేష్ దుర్గ కృష్ణ దిండు భాస్కర్ పబ్బు వంశీ పక్కీరు శ్రీనివాసరెడ్డి నునె సహదేవ్ నూనె మాధవి కట్ట కృష్ణ పబ్బు వంశీ హాల్యాస్పేట గౌతమ్ పి శ్రీనివాస్ చారి రేవల్లి స్వప్న కొయ్యడ స్వామి సామ పెద్దిరెడ్డి కిరణ్ కుమార్ ఏనుగు అంజిరెడ్డి కొలను జనార్దన్ రెడ్డి బేకుల పెంటారెడ్డి పాస్ రెడ్డి పక్కీరు వెంకటరెడ్డి గుర్రం రవీందర్ తేలుకుంట్ల శ్రీధర్ యెషబోయిన కృష్ణ యాదవ్,మోర నగేష్ కాయితి యాదయ్య గౌడ్, గూడూరు భూపాల్ రెడ్డి,ఎడ్లూరి శ్రీనివాస్, వికాస్ ఎండి షరీఫ్,బత్తుల తిరుమలేష్ పాలకూర ప్రవీణ్,పాలెం నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నంది ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ నందు డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు కోర్సు పూర్తి చేసుకుని కళాశాలను వీడుతున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు.విద్యార్థులు కాలేజీతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. శోభారాణి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కళాశాలకు ఆస్తి లాంటి వారని, కళాశాల పేరును నిలబెట్టేవారని తెలిపారు విద్యార్థులు ప్రతికూలతలను అనుకూలతలుగా మలచుకొని లక్ష్యం దిశగా ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఆద్యంతం భావోద్వేగంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ సీ హెచ్.మీన, డా. డి.శ్రావణి,అధ్యాపకులు పాల్గొన్నారు.విద్యార్థులు నృత్యాలతో సందడి చేసారు.

# రాజుల కాలం నాటి పురాతన బావినిసంరక్షించాలి...

-అఖిలపక్ష,ప్రజాసంఘాలు,సీనియర్ టిజన్ ఫోరం,ఆధ్వర్యంలో ధర్నా.



గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 25( ప్రజా గొంతుక):గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాల ఎదురుగా ఉన్న రాజుల కాలం నాటి పురాతన బావిని సంరక్షించాలి అని అఖిలపక్షం, ప్రజా సంఘాలు, సీనియర్ సిటిజన్ ఫోరమ్ ఆధ్వర్యం%ఱ%లో ధర్నా కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ...పురాతన బావిని ఎవరైతే అక్కడ కబ్జా వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు.అయితే అబ్జా చేసిన వారికి కొంతమంది సహకరిస్తున్నారని పేర్కొన్నారు. దీనిని ఖండిస్తున్నాము. జిల్లా కేంద్రంలో పురాతన కట్టడాలను కాపాడటానికి పురావస్తు శాఖ పూనుకోవాలని కోరారు. ఈ సమస్యలో కలెక్టర్ జోక్యం చేసుకొని రక్షించడానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.గద్వాల పట్టణ మునిసిపల్ కమీషనర్ అన్ని పురాతన కట్టడాలను పరిరక్షించాలని డిమాండ్ చేస్తున్నాం . అట్టి కట్టడాలలో కబ్జాలు జరిగితే తీవ్రమైన ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఈపీఎఫ్ శంకర,ప్రభాకర్,సీనియర్ సిటిజన్ ఫోరమ్ మోహన్ రావ్, బి ఆర్ఎస్ నాగర్ దొడ్డి వెంకట్రాములు, సిపిఐ ఆంజనేయులు, సిపిఎం వెంకటస్వామి, జేఏసీ నాయకుడు మధుబాబు, బహుజన రాజ్య సమితి యం. వాల్మీకి, కె. వినోద్ కుమార్,కోళ్ల హుస్సేన్,తెలంగాణ రైతాంగ సమితి జక్కుల వెంకటయ్య,గోపాల్ యాదవ్, సి ఎల్ సి సుభాన్, సిపిఐ (యం యల్) కార్తీక్, దానయ్య , వి ఆర్ ఎస్ వి కుర్వ పల్లయ్య, గంజిపేట రాజు, సిపిఐఎమ్మెల్ రంగన్న, ఆకన్న,ధర్మన్న, టీ ఎన్ ఎస్ ఎఫ్ సుభాన్, బిఎస్ఏ కృష్ణ, మైనార్టీ నాయకులు సాధత్, రైమతుల్లా తదితరులు పాల్గొన్నారు.







## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ని ఏర్పాటు చేయాలి

ఉడుగు శ్రీనివాస్ గౌడ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చౌటుప్పల్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా చౌటుప్పల్ కోర్టు ముందు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.మరియు కోర్టు విధులను బహిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ అధ్యక్షులుఉడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోజురోజుకీ న్యాయవాదుల మీద దాడులు హత్యలు పెరిగిపోతున్నాయని అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అదేవిధంగా న్యాయవాది ఇజ్రాయిల్ మృతికి కారణమైన దస్తగిరిని వెంటనే శిక్షించాలని కోరారు. మరియు కొయ్యలగూడెం వాస్తవ్యులు న్యాయవాది గద్దం యాదగిరి గుండెపోటుతో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్,సహాయ కార్యదర్శి జల్ల రమేష్, కమిటీ సభ్యులు జక్కర్తి శేఖర్,అల్లి స్వాతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి,తడక మోహన్,ఎస్.ఆర్ భిక్షపతి,బాల్యం వెంకట చలపతి,రాధాకృష్ణ,వాకిటి నరసింహారెడ్డి,చామల్ల జంగయ్య,పాల జంగయ్య పరమేష్, గంగదేవి రవీందర్,కానుగు వెంకటయ్య,ఎండి ఖయ్యూం పాషా,దేశగోని శ్రీశైలం,మేడి సత్యనారాయణ,గర్దాసు రాఘవేంద్ర,పిట్టల భరత్ చంద్ర, ఎ.శంకర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్ నిర్మించండి

- అభయ జ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు లత



కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 31 వ వార్డు, ఇస్లాంపురలో భవాని రోడ్ ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న స్థలంలో పల్లె ప్రకృతి వనం, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అభయ జ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నంగునూరు లత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 31 వ వార్డులో గతంలో మునిసిపల్ కార్యాలయం ఉండేదనుకు ఇక్కడ గృహాలు నిర్మించారని, అందులో ఎవరు లేకపోవడంతో ఆ తర్వాత ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రాథమిక పాఠశాల నిర్మించి విద్యా బోధన చేసే వారని ప్రస్తుతం అది కూడా నడవడం లేదని, ఆ భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఆ భవనాన్ని తొలగించి ఆ స్థలంలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడంతో పాటు వార్డు ప్రజలు అనుగుణంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గతంలో ప్రజావాణిలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేశానని ఇప్పటికైనా కలెక్టర్ దృష్టి సారించి ఆ స్థలాన్ని ఉపయోగం లోకి తీసుకురావాలని కోరుకుంటున్నాను అన్నారు.

## స్కావెంజర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలి

- టీపీటీఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల లింగం



- కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పాఠశాలలో పని చేస్తున్న స్కావెంజర్లకు వెంటనే గౌరవ వేతనం చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతల లింగం అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో కేవలం సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మూడు నెలలకు మాత్రమే ఒక సారి వేతనాలు చెల్లించడం జరిగిందన్నారు. డిసెంబర్ మాసం నుండి చెల్లించాల్సి ఉందన్నారు. ఒక వైపు మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం ముగియనుంది. ఇంతవరకు నిధులు పాఠశాలలకు విడుదల కాలేదని, పాఠశాలలలో స్కావెంజర్ల సేవలు లేనిదే పాఠశాల నిర్వహణ కష్టంగా ఉంటుందని, ప్రతి పాఠశాలలో అటెండర్ పోస్టులు లేవు. అటెండర్ లేని చోట అన్ని పనులు చేసుకోవాలంటే ప్రధానోపాధ్యాయులకు తలకు మించిన భారంగా మారిందన్నారు. ఒక పాఠశాలలో ఆవరణ, తరగతి గదులు శుభ్రం చేయడం, తాగు నీరు ఏర్పాటు చేయడం, మరుగుదొడ్ల నిర్వహణ, చెట్ల పెంపకం లాంటి పనులు తప్పనిసరి చేయడం వీటితోపాటు ఇతరత్రా పనులు కూడా చేయవలసి ఉంటుందన్నారు. ప్రతి పాఠశాల పచ్చదనం పరిశుభ్రతతో ఉండాలనేది సామాజిక సూత్రం అని పేర్కొన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల వ్యక్తిగత ఆరోగ్యం, చుట్టూ ఉన్న పరిసరాల మీద ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత, పరిసరాల సంరక్షణ మొదలగు అంశాలు చిన్ననాటి నుండే అవగాహన కల్పించాలి. ఇవన్నీ విద్యార్థుల నేర్చాలంటే పాఠశాలలలో ప్రత్యేకంగా అలవాటు పడాలి. ఇవన్నీ సాధ్యం కావాలంటే ప్రతి పాఠశాలలో స్కావెంజర్ల సేవలు తప్పనిసరి అన్నారు. గతంలో ప్రతి పాఠశాలలో పాఠశాల నిర్వహణ కోసం స్కావెంజర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. విద్యార్థుల సంఖ్యను బట్టి స్కావెంజర్లను నియమించుకొని, నెల నెలా గౌరవ వేతనాలు చెల్లించడం జరిగింది. స్కావెంజర్లతో పాఠశాలలకు చాలా మేలు కూడా జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతి పాఠశాలలలో స్కావెంజర్ల అవసరం గుర్తించి, విద్యార్థుల సంఖ్యను బట్టి గౌరవ వేతనం నిర్ణయించి, స్కావెంజర్ల నియామకం చేశారు. మొదటగా వీరికి మూడు నెలల అనగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలకుగాను మూడు నెలల మాత్రమే గౌరవ వేతనం విడుదల చేయడమైనదన్నారు. ప్రస్తుతం డిసెంబర్ మాసం నుండి నిధులు విడుదల చేయకపోవడం మూలంగా గౌరవ వేతనం మీద మాత్రమే ఆధారపడి ఉన్న స్కావెంజర్లకు ఇబ్బందిగా ఉంది. ఎప్పుడు వేతనాలు అందుతాయో అని ఎదిరి చూస్తున్నారు. ఆర్థిక సంవత్సరం మార్చి నెలతో ముగియనుంది. మార్చి 31 లోపు వేతనాలు చెల్లించాలి. కావునా విద్యా శాఖ తొందరగా నిధులు విడుదల చేస్తే, ప్రధానోపాధ్యాయులు వెంటనే స్కావెంజర్లకు చెల్లించడానికి సమయం ఉంటుందన్నారు. కావునా ప్రభుత్వం వెంటనే స్కావెంజర్ల కు గౌరవ వేతనం విడుదల చేయాలని కోరుతున్నా అన్నారు.



## బిజెపి మత చాందసవాద రాజకీయాలను మానుకోవాలి

వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

ప్రజా గొంతుక /వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ %ఱ% కోతపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ కమ్మగాని ప్రభాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోషాల వెంకన్న గౌడ్ లు విలేఖర్లతో మాట్లాడుతూ....గతములో వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు గుళ్ళు కడితే బిచ్చా గాళ్లు అవుతారు,బడులు కడితే విద్యావంతులు అవుతారని మాట్లాడిన మాటలను బీజేపీ నాయకులు వక్రీకరించి రాజకీయ రంగును పులుముతున్నారు మన శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు డా: బీ ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే విధంగా అంబేద్కర్ హైదరాబాద్లో మాట్లాడడం జరిగింది.వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడిన మాటలు డా:అంబేద్కర్ గారు చెప్పినవే.ఓ.ఏస్.నేడు ఈ దేశములో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలుస్వేచ్ఛాగాజీవిస్తూఐఏఎస్,ఐపీఎస్,డాక్టర్లు,లాయర్లు,ఇంజనీర్లు,పొలిటీషియన్లు అయ్యారు అవుతున్నారా టె,డా:బీ.ఆర్ అంబేద్కర్ చలవే.మిలాగా నిత్యం మతం,ఐజనలు చేసుకుంటూ పోతే మా వర్గాలు ఈ దేశములో జీవించే స్థానమే లేదు.ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ని జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్లో న్యాయ శాఖ మంత్రి నీ చేసి గౌర వించింది.మీలాగా(బీజేపీ)గుళ్ళు,గోపురాలు,ఐజనలు,కీర్తనలు నమ్ముకుంటు,చేసుకుంటూ పోతే ఎస్సీ, ఎస్టీ లు వంద సంవత్సరాల క్రితం ఎలా ఉన్నా మో,నేటి వరకు అలానే ఉండే వాళ్ళము.నేడు ఈ దేశములో బీజేపీ పార్టీ మతం పేరుతో రాజకీయం చేయకుండా,లౌకిక ప్రజాస్వామ్య లోకి రాండి.135 సంవత్సరాల నుండి మొదలుకొని నేటి వరకు ఈ దేశంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,నిమ్న,అణగారిన వర్గాల ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తూ వస్తుంది.నేడు కూడా కాంగ్రెస్ పార్టీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదంతో బ్రహ్మ నడంగా ముందుకు వెళుతున్నా ము.భవిష్యత్ ఎన్నికలలో ప్రజలు ఎవరిని ఆదరిస్తారో తెలుస్తోంది.గురువింద గింజ లాగా మాటలు మాట్లాడి మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం.

## నిత్యవసర సరుకుల పంపిణీ చేసిన జంతు ప్రేమికుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు



ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)జంతు ప్రేమికుల సంఘం.వ్యవస్థాపక అధ్యక్షుడు ఘంధం బాబూరావు ఆధ్వర్యంలో పేదరికములో కష్టాల్లో ఉన్నవారికిసహాయం చెయ్యాలనే మంచి ఉద్దేశంతో మీసాల సోను.గంధం బాబూరావు . కోల శ్రీనివాస్ ల సహకారంతో పేద వారికి ఆరోగ్యం భాగా లేని వారికి కష్టాల్లో ఉన్న వారికి సహాయం చెయ్యడం జరుగుతుందనిఈరోజు నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారం భించ దం జరిగింది నెలకు ఒకరికి నెలకు సరిపడ నిత్యావసర వస్తువులు ఇవ్వడం జరుగుతుంది ఈకార్యక్రమంలోమనివర్గ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# పాంబండ పుణ్యక్షేత్రంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణము

దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,కార్య నిర్వహణ అధికారి బాలనర్సయ్య.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండ వెలికిచర్ల గ్రామ పరిధిలోని పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి పార్వతీ పరమేశ్వర కళ్యాణము అత్యంత వైభవంగా దేవాలయ కార్య నిర్వహణ అధికారి బాలనర్సయ్య దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లవారు జామున రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు రాత్రికి అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఈ కార్యక్రమానికి కూడా,జాతరకు వచ్చు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు ఏర్పాట్లు కూడా చేశామని తెలిపారు.కావున అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.ఈ స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,దేవాలయ అర్చకులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సేన 14వ డివిజన్ ఇన్చార్జిగా "సౌరం అజయ్"



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ ఆదేశాల మేరకు కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్ మరియు వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు చిర్ర సుమన్ గౌడ్ ల ఆధ్వర్యంలో మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గం లోని 14వ డివిజన్,రెవెన్యూ ఏనుమాముల గ్రామానికి చెందిన సౌరం అజయ్ ని కేటీఆర్ యువసేన 14వ డివిజన్ ఇన్చార్జిగా ఉత్తర్వులు జారీ చేస్తూ..నియామకపు పత్రాన్ని అందజేయడం జరిగింది.అనంతరం కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్ మాట్లాడుతూ...బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు "కేటీఆర్" బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు "కేసిఆర్" నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని వెల్లడించారు.కార్యక్రమంలో కేటీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవియుక్త్ రెడ్డిజన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు దుగ్గొండి మండలం గిర్నిబావి పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు అనంతరం స్వీట్స్ పంపిణీ చేసినారు ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల బాబు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నారు కిరణ్ రెడ్డి బలిగే నర్సింగరావు మల్లంపల్లి మాజీ ఎంపీపీ చుక్క రమేష్ క్లస్టర్ ఇంచార్జి ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి గిర్ని బావి పార్టీ అధ్యక్షులు పెండ్లి వెంకటేశ్వర్లు నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ ద్యజియా నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజబాబు మందపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులురాజేశ్వర చార్యులుమండల మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి కాంగ్రెస్ మండలం అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భరత్ రెడ్డి ద్యాగం శివాజీమండల యూత్ వర్కింగ్ అధ్యక్షులు సుకినే నాగరాజు మండల నాయకులు అమ్మ రోహిత్ కోరే రాజేష్ కరుణాకర్ సుమంత్ ప్రదీప్ సునీల్ మట్ట స్వామి ప్రశాంత్ సురేష్ బండారి ప్రకాష్ అజ్మీర తిరుపతి బూసాని తిరుపతి మాదాసి వసంత్ జటబోయిన పవన్ రాజబాబు కమల్ గోపి మండల మహిళా కమిటీ అడవి రంగాపురం మాజీ సర్పంచ్ సునీత కోతి మమత సుజాత కాల్వల శాంత తదితరులు పాల్గొన్నారు



# న్యాయవాది ఇజ్రాయిల్ కి నివాళులు అర్పించిన మంద కృష్ణ మాదిగ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన మాదిగ న్యాయవాది ఇజ్రాయిల్ నిన్న హత్యకు గురై మరణించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఇజ్రాయిల్ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలపడం జరిగింది.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతు ఒక మాధిగ న్యాయావధుని కోల్పోవడం మాదిగ జాతికి తీరని నష్టం జరిగిందనీ ఆవేధనా వ్యక్తం చేశాడు .ఈ హత్య వెనుక బలమైన కారణం వుండిచుని కుటుంబ సబ్యులు ,ప్రజాలు అనుమానిస్తున్నారు.కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ధినిపై ఓకమిటీ వేసి విచారణ చేసి ధోషికి కటిన శిక్ష వేయాలని విఘ్నప్తి చేస్తున్నం డిమండ్ చేస్తున్నం.ఈ కార్యక్రమములో పాల్గొన్నావారు ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు రావుగళ్ల బాబు మాదిగ , ఎమ్మెస్ పి జిల్లా కో ఇంచార్జిలు మద్దిలేటి మాదిగ,గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలం ఇంఛార్జ్ బక్కని రవి మాధిగ, ఎమ్మెస్ పి మండలాధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హనుమగళ్ల చంద్రయ్య మాదిగ,ఒత్తుల రఘుపతి మాదిగ,నందిగామ నర్సింహ మాదిగ, జంగయ్య మాదిగ, స్వామి మాదిగ, జగన్ మాదిగ, ప్రవీణ్ మాదిగ, ప్రేమ్ రాజ్ మాదిగ, రాకేష్ మాదిగ ,బొర్రా రవి మాదిగ,రత్నం మాదిగ,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ విధేయుడిని కోల్పోయాం: కెవిఎల్ఆర్

ఇజ్రాయిల్ పార్థీవదేహంపై పార్టీ జెండా ఉంచిన నేతలు

తుమ్మలూరు నివాసంలో నివాళులు అర్పించిన హస్తం శ్రేణులు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ విధేయుడు, సీనియర్ నాయకులు ఎర్రబాపు ఇజ్రాయిల్ ను కోల్పోవటం వ్యక్తిగతంగా, పార్టీకీ తీరని లోటని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

తుమ్మలూరు నివాసంలో ఇజ్రాయిల్ పార్థీవదేహానికి పూల మాలలు వేసి.. కాంగ్రెస్ జెండా ఉంచి కేఎల్ఆర్ నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కిచ్చెన్నగారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి ఇజ్రాయిల్ అన్నారు.

కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని లక్ష్మారెడ్డి ప్రార్థించారు.

క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం జరుగుతున్న అంతిమయాత్రలో కేఎల్ఆర్ పాల్గొన్నారు.ఇజ్రాయిల్ కు నివాళులు అర్పించిన లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళా నేతలు ఉన్నారు.

# విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్స్ ను వెంటనే అందిస్తాం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలంలోని ఎం పి యు పి ఎస్ రాయపట్నం పాఠశాలలో జరిగిన డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మధిర మండల ఎం.ఆర్.ఓ.ఆర్ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఏ సర్టిఫికెట్స్ అవసరమైన వెంటనే అందిస్తామని తెలిపారు.రాయపట్నం పాఠశాలలో 19 మంది విద్యార్థులకు ఆధార్ కార్డులు లేవు వారు ఆధార్ సెంటర్ కి వెళ్తే డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ ఉంటేనే ఆధార్ వస్తుందని తెలిపారు. స్థానిక పాఠశాలలో ఎస్ జి టి గా పనిచేసే జల్లా విశ్వనాథం సహా ఉపాధ్యాయులు మహేంద్ర కుమార్ రాజకుమారి జనార్దన్ రెడ్డి సహకారంతో డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ ప్రాసెస్ పూర్తిచేసి ఎంఆర్ఓ ఎండిఓ ల సహకారంతో 19 మంది విద్యార్థులకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ తెప్పించినారు ఆ సర్టిఫికెట్స్ ను స్థానిక ఎం ఆర్ ఓ ఎండిఓ ఎంఈఓ ల చేతుల మీదుగా వారి వారి తల్లిదండ్రులకు అందజేశారు. గౌరవ ఎంఆర్ఓ మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి మంచి ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ లో ఏ దళారుల్ని నమ్మవద్దని డైరెక్ట్ గా అప్లై చేసుకుని సర్టిఫికెట్స్ పొందవచ్చునని తెలిపారు. తరువాత ఎండిఓ బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులే మీకు సర్టిఫికెట్స్ తెప్పించడం చాలా ఆనందించిదగిన విషయమని తెలిపారు. ఎవరికీ ఏ అవసరం ఉన్నా వెంటనే తీరుస్తామని మేము ప్రజల కోసమే పనిచేసేదని తెలిపారు ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాల చాలా పరిశుభ్రంగా ఉన్నదని అన్ని వసతులు ఉన్నాయని మరియు మండలంలోని రాయపట్నంలో మధ్యాహ్న భోజనం చాలా రుచిగా బాగుంటుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల అంతిమ లక్ష్యం విద్యార్థులు చక్కగా చదివి జీవితంలో స్థిరపడటమేనని తెలిపారు. 19 మంది విద్యార్థులకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ తెప్పించిన విశ్వనాథం కి వారికి సహకరించిన మహేంద్ర కుమార్ రాజాకుమారి జనార్దన్ రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు పాఠశాల అపార్ 100% పూర్తవుతుందని ముఖ్యంగా ఒకటి రెండు విద్యార్థులు ను వారి వారి తల్లిదండ్రులు ప్రతిరోజూ పాఠశాలకి హాజరయ్యే విధంగా చూడాలని తెలిపారు. ఇంతటి కార్యక్రమం సక్సెస్ కావడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాజు కారణమని తెలిపారు. పాఠశాల హెచ్ఎం డేవిడ్రాజు మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులకు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్స్ వచ్చుటలో సహాయం చేసిన గౌరవ ఎమ్మార్వో కి ఎండిఓ కి ఆర్ ఐ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు చివరగా విశ్వనాథం మాట్లాడుతూ పిల్లలకి డేటాఫ్ బర్త్ తెప్పించడంలో నా కృషి చాలా తక్కువ అని మొత్తం ఎమ్మార్వో వల్లే వారి అందరికీ డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్స్ వచ్చాయని తెలిపారు కావున రాయపట్నం గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అందరం కూడా మన మండల ఎమ్మార్వో కి ఎండిఓ కి ఆర్ ఐ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని తెలిపారు. చివరగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మార్వో ని ఎండిఓ ని ఎంఈఓ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భాను ప్రకాష్ ఉపాధ్యాయులు అజయ్ కుమార్ విజయ అర్జున్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.



# డివిజన్ వ్యాప్తంగా అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి తనయుడు ఈరోజు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న యువ నాయకుడు యంగ్ డైనమిక్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన సందర్భంగా నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ చేసిన నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కె షఫీక్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ అల్లి అనిల్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండీ సలీం, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి గద్ద అఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మాదారపు చరణ్, చిట్టీ ప్రశాంత్, మచ్చకంటి మనోజ్ కుమార్, దేవా, సురేందర్, తదితరులు పాల్గొన్నారు..



# పాల్వంచని నియోజకవర్గంగా ప్రకటించాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ,త్వరలో జరగబోయే పునర్విభజనలో పాల్వంచ మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించి, జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ సీటును ఎస్సీలకు కేటాయించాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందరరావు ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను విడదీసిన సమయంలో కొత్తగూడెం,అశ్వరావుపేట, ఇల్లందు,పినపాక,భద్రాచలం నియోజకవర్గాలు జిల్లా పరిధిలోకి వచ్చాయని, కొత్తగూడెం అసెంబ్లీ సీటు జనరల్ కాగా,మిగతా నాలుగు నియోజకవర్గాలు ఎస్టీలకు కేటాయించారని,జిల్లాలో ఎస్సీలకు ఒక్క అసెంబ్లీ సీటు లేకపోవడంతో ఎస్సీల ప్రజాప్రతినిధి లేరని, దీనితో జిల్లాలో దళితులు అధికంగా ఉన్నా అభివృద్ధిలో వెనుకబడి ఉండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే పునర్విభజనలో కొత్తగూడెం జనరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పాల్వంచ మండలాన్ని విడదీసి,పాల్వంచ మండలం,ములకలపల్లి మండలం, బూర్గంపాడు మండలాలను కలుపుతూ పాల్వంచ అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించి,జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ సీట్లు ఎస్సీలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దీనివల్ల పాలనా సౌలభ్యం జరగడమే కాక, జిల్లాలో దళితులకు ప్రాతినిధ్యం కల్పించినట్లు అవుతుందని ఆయన తెలిపారు. త్వరలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నాయకత్వంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు ఆధ్వర్యంలో పాల్వంచను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించి,అసెంబ్లీ సీటును ఎస్సీలకు కేటాయించే వరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము,నాయకులు పెంకి శ్రీనివాస్,కాల్వ రామారావు,పిల్లి మల్లేష్,గుర్రం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆశ వర్కర్స్ ల అక్రమ అరెస్టును నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన

–సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

ప్రజా గొంతుక కూకట్ పల్లికూకట్ పల్లి నియోజకవర్గం లోనీ బాలానగర్ చౌరస్తా లోనీ తెలంగాణ తల్లీ విగ్రహం దగ్గర ఆశాల అక్రమ అరెస్ట్ లను నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ... సోమవారం చలో కోఠి కమిషనరేట్ ధర్నా చేస్తున్న ఆశవర్కర్ లను రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్భంధం లో అరెస్ట్ లు చేసిన వేలాది మంది ఆశాలు కోఠికీ వస్తే ధర్నా జరగనీయకుండా అక్రమ అరెస్ట్ లు చెయ్యడం మగ పోలీస్ లు మహిళా ఆశలను అరెస్ట్ లు చెయ్యడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశలకు ఫిక్సిడ్ వేతనం 18000రూ ఇవ్వాలని, ఇఎస్ ఎస్ ఐ, పిఎస్ లను అమలు చెయ్యాలని, మట్టి ఖర్చులకు 50,000రూ మరియు రిటర్న్ మెంట్ బెన్ఫిట్ లు కల్పించాలని ఆ విషయాల పై అసెంబ్లీ లో చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నీ డిమాండ్ చెసారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ లీడర్ లు అనిత, సబియా, ఆశలు భాగ్యలక్ష్మి, అపర్ణ, రేణుక, పద్మమ్మ, దీప్తి, లలిత,మంజుల తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని జర్నలిస్టులు గత వారం రోజులుగా ఇండ్ల స్థలాల కోసం చేస్తున్న నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఈరోజు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో చేసిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడారు.గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇప్పుడు ఆ స్థలాలకు రుసుము కట్టమని చెప్పడం విరుద్ధమని వారికి న్యాయంగా ఇళ్లస్థలాలు ఇవ్వాలని వారు అన్నారు.ఎంతోమంది పెట్టుబడుదారులు వ్యాపారులు ఎవరి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ స్థలాలను సింగరేణి స్థలాలను ఆక్రమించుకుంటున్నారు. కానీ జర్నలిస్టులు న్యాయంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల పాత్ర కృషి మరువలేనిది తెలంగాణ ఉద్యమంలో పెన్ డౌన్ లాంటి కార్యక్రమాలు చేసి చరిత్ర సృష్టించారని తెలంగాణ సాధించుకోవడంలో జర్నలిస్టుల పాత్ర ఉందన్న విషయాన్ని చరిత్ర మరువదని వారన్నారు. కావున తక్షణమే జర్నలిస్టు న్యాయమైన సమస్యను పరిష్కరించాలని ఎలాంటి రుసుములు లేకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణం కూడా చేపట్టి ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ మండల నాయకులు రమేష్,కిషన్,పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు రఘు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 9 నుండి 1వ నుండి 9వ తరగతి విద్యార్థులకు ఎస్ ఏ 2 పరీక్షలు ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- నాగర్ కర్నూల్ జిల్లాలో 1వ తరగతి నుండి 9వ తరగతుల విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్–2 (ఎస్ఏ–2) పరీక్షలు ఏప్రిల్ 9 నుండి 17 వరకు నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకోసం ఒకటి నుంచి తొమ్మిది తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ 2 (ఎస్ఏ–2) పరీక్షలు ఏప్రిల్ 9 నుంచి 17 వరకు నిర్వహించేలా రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుల ఉత్తర్వుల ప్రకారం ఈనెల 26వ తేదీ నుండి మండలాల మండల వనరుల కేంద్రాల్లో ఆయా మండలాల్లోని అన్ని యాజమాన్య పాఠశాలలు ఎస్ఏ 2 ప్రశ్న పత్రాలను తీసుకోవాలని సూచించారు.పరీక్షల అనంతరం జవాబుపత్రాలను కూడా వెంటనే మూల్యాంకనం చేసి, ఏప్రిల్ 23న ఫలితాలు వెల్లడించాలని, అనంతరం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి, ప్రోగ్రెస్ కార్డులు అందించాలని డిఇఓ రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 1100 వివిధ మాధ్యమాల పాఠశాలల్లో 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు సుమారుగా 1 లక్షకు పైగా విద్యార్థులు చదువుతున్నారని, వీరందరూ ఏప్రిల్ 9వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఎస్ఏ 2 పరీక్షలకు హాజరయ్యేలా సంబంధిత పాఠశాలలో ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, ఉదయం 9 గంటల నుండి 11:30 గంటల వరకు 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు, ఉదయం 9 గంటల నుండి 11:45 8వ తరగతి వరకు, అదేవిధంగా ఉదయం 9 గంటల నుండి 12 00 గంటల వరకు 9వ తరగతి విద్యార్థులకు సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలు ఎస్ ఏ 2 సమర్థవంతంగా నిర్వర్తించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# బండి సంజయ్ పై–పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ నాయకులు





ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)

కేసిఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు, హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు తనపై కేసు నమోదు చెయ్యాలని చెన్నూర్ నియోజకవర్గం కృతనపల్లి మున్సిపాలిటీ పోలీసు స్టేషన్ లో బి ఆర్ ఎస్ నాయకులు మంగళవారం ఫిర్యాదు చేసినారు ఈ సందర్భంగా చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని లేని ఎడల తనను ఎక్కడ పడితే అక్కడ అడ్డుకుంటామని తెలంగాణకు సెంట్రల్ నుండి నిధులు కేటాయించే ఆలోచన ధైర్యం లేదు కానీ తెలంగాణ రాష్ట్రనీ సాధించిన కెసిఆర్ పైన ఇష్టానుసారంగా మాట్లాడడం నీ అవివేకానికి నిదర్శనం అని అన్నారు. మీకు చేతనైతే తెలంగాణకు నిధులు తేవాలని సూచించారు. ఇంకొకసారి కెసిఆర్ ని కానీ బీఆర్ఎస్ పార్టీ పైన నోరు జారితే కబార్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంబగొని సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు జాడి శ్రీనివాస్,రామిడి కుమార్,గడ్డం రాజు,టైలర్ రాజు,స్వరూప మాజి ప్రజాప్రతినిధులు పోగుల మల్లయ్య,రేవేల్లి ఓదెలు, జిలకర మహేష్,పారుపెల్లి తిరుపతి,జక్కనబోయిన కుమార్,యువ నాయకులు ఆర్నే సతీష్,కొండ కుమార్, లక్ష్మీ కాంత్, ఆశనవేణి సత్యనారాయణ,చంద్రకిరన్, సాయి కృష్ణ,దినేష్,క్రాంతి, నస్పూరి శివ,గోనే రాజేందర్, బుధగడ్డ రమేష్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు సువర్ణావకాశం

తెలంగాణ రాష్ట్ర అటవీ,దేవదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ




ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదె నవీన్):తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ,యువకులకు మెగా జాబ్ మేళా జరగనున్నది.వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని,మీ పేరును నమోదు చేసుకొని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుకుంటున్నాను.తేదీ ఏప్రిల్ 11,2025 వేదిక...ఎం.కే నాయుడు హోటల్ అండ్ కన్వెన్షన్ రైల్వేస్టేషన్ దగ్గర,వరంగల్.సమయం:ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం.

# నేడు సాంబశివుడి 14.వ వర్ధంతి



వలిగొండ మార్చి 25 ప్రజా గొంతుక ప్రతినిధి బుధవారం వలిగొండ మండలంలోని దాసిరెడ్డి గూడెం గ్రామంలో ఉదయం 9 గంటలకు మాజీ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి టిఆర్ఎస్ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కోనపురి సాంబశివుడు అలియాస్ ఐలన్న 14వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సాంబశివుడు చిన్నతనం నుండి ప్రజా పోరాటంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరి రాష్ట్ర సాధన కోసం పనిచేస్తున్న సమయంలో హత్య గావించబడ్డాడు సాంబశివుడి ఆశయ సాధన కోసం అభిమానులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరుకావాలని కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు

# ధర్మోజిగూడెంలోబోరువేయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో వేసవికాలంలో ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నీటి కొరత విషయం గుర్తించిన ధర్మోజి గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన నిధులతో ధర్మాజీగూడెం గ్రామంలో బోరు వేయించారు. రాజగోపాల్ రెడ్డి అనుమతించాడు దేవుడు వరమిచ్చాడు అన్నట్టుగా ధర్మాజీగూడెం గ్రామంలో బోరు వేయించగానే బోరు నుంచి సమృద్ధిగా వాటర్ రావడం జరిగింది.దీంతో గ్రామ ప్రజలందరూ హర్ష వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామ కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ కొయ్యడ సైదులు గౌడ్,మాజీ ఉప సర్పంచ్లు కొంతం బుచ్చిరెడ్డి,కొంతం రామకృష్ణారెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి,ఊదరి లింగయ్య, ఊదరి భీమయ్య,సామిడి లింగారెడ్డి, చెన్నోజు విజయాచారి,ఎంగలి భీమ్ రెడ్డి,వల్లబోతు లింగయ్య, ఐత రాజు బాలయ్య,పిసాటి బాల్ రెడ్డి, దాసరి లింగయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆశాలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్తెలంగాణ రాష్ట్రంలోని ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం బోనకల్ మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన తెలియజేశారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని ఆశాలను అరెస్టు చేయడాన్ని బోనకల్ సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్,సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు లు తీవ్రంగా ఖండించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి వెట్టి చాకిరి చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సౌకర్యాలు కల్పించాలన్నారు. పెన్షన్ చెల్లించాలని కోరారు. ఆశా వర్కర్ల పలు సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, గిరిజన సంఘం నాయకులు గుగులోతు నరేష్ కెవిపిఎస్ సీనియర్ నాయకులు ఏసుపోగు బాబు ఆశా కార్యకర్తలు సరోజినీ అంజలి శిరోమణి యశోద తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి.



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ కలెక్టరేట్ కార్యాలయం నందు బుధవారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రబీ సీజన్ లో ధాన్యం సేకరణకు 446 కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు కొనుగోలు కేంద్రాల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న యాసంగి సీజన్ లో 26 వేల ఎకరాల వరి పంట సాగు చేసినందున సుమారుగా 6.20 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు 5.63టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేశారు. అలాగే ప్రభుత్వ అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనీ అయన కోరారు. ధాన్యం వచ్చిన ప్రాంతాలలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచనలు చేశారు. అదే విధంగా అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ప్రతి కేంద్రం లో రైతులకు త్రాగునీరు, ఓఆర్ ఎస్ ప్యాకేట్స్, ఎండా తీవ్రతకు తగిన టెంట్లు ఏర్పాట్లు చేసుకోవాలని సరిపడా తేమ యంత్రాలు, ప్యాడి క్లినర్స్ అందజేయాలని కోరారు. జిల్లాకు కేటాయించిన ప్యాడి క్లినర్స్ ను సద్వినియోగం చేసుకోవాలని అలాగే గోనె సంచులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యానికి క్వింటాలు కు కనీస మద్దతు ధర గ్రేడ్–ఏ రకానికి గాను రూ.2,320/–, కామన్ రకానికి రూ. 2,300/– మరియు సన్న రకం వడ్లకు చెల్లించాల్సిన 500/– బోనస్ కొరకు రైతులు తమ ధాన్యం వివరములను ట్యాబ్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని 24 గంటలలో వారి బ్యాంక్ ఖాతాలలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను పరిష్కరించాడానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 08468–220051 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# దోమకొండ. ఐసిడిఎస్. ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు అంగన్వాడీల ధర్నా.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ అంగన్వాడీలను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ. ఫ్రీ ప్రైమరీ సెక్షన్స్ నిర్వహించవద్దని దోమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టులో 12 గ్రామాలలో అమలు చేయుటకు అధికారులు ఉత్సాహం చూపించడం సరైనది కాదని ఈ సమావేశంలో పాల్గొన్న అంగన్వాడీ యూనియన్. సిఐటియు. కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు. సురేష్ అన్న ఐసిడిఎస్. అధికారులకు విజ్ఞప్తి చేశారు. నూతన విద్యా విధానం వలన ఐసిడిఎస్ పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని దీనివలన. గ్రామీణ స్థాయిలోని. గర్భిణి. బాలింతల కు. మరియు. జీరో టు ఐదు సంవత్సరాల పిల్లలకు దీనివల్ల నష్టం కలుగుతాదని. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఉద్యోగులకే ఎస్సారు బెట్టే ప్రమాదం ఈ సందర్భంగా సురేష్ అన్న హెచ్చరించారు. కేంద్ర. రాష్ట్ర. ప్రభుత్వాలు. నూతన విద్యా విధానాన్ని అమలు చేయకుండా. ఇప్పుడున్న పాత పద్ధతిలో కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అదే నియెడల అంగన్వాడి టీచర్స్ మినీ టీచర్స్ హెల్పర్స్ చేసే దశల వారి పోరాటానికి సిఐటియు. పూర్తిగా మద్దతు తెలుపుతూ వెందంటూ ఉంటూ దశల వారి పోరాటం చేయవలసి వస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా సురేష్ అన్న హెచ్చరించారు









## ఆశల అక్రమ అరెస్టులను నిరసనగా

# సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ రాష్ట్రంలోని ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం హైదరాబాద్ లోని మెడికల్ అండ్ హెల్త్ కమిషనరేట్ ఎదుట ధర్నాకు వెళుతున్న పోలీసులు అడ్డుకొని ఆశాలను అరెస్టు చేయడాన్ని సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళి తీవ్రంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తలపోలు రాధాకృష్ణ రైతు సంఘం జిల్లా నాయకులు పాపినేని రామనర్సయ్య ఖండించారు.తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ%శీ% ఇచ్చిన హామీలు,కార్మిక హక్కులను గుర్తు చేస్తూ ఆశా అంగన్వాడి టీచర్స్ మధ్యాహ్న భోజన కార్మికులు సంఘటిత సంఘటిత కార్మికులు శాంతియుత నిరసన చేసేందుకు ప్రయత్నిస్తే గత వారం రోజులుగా వీరిపై అనేక ఆంక్షలు నిర్బంధాలు విధిస్తున్నారని కార్మికుల కార్మిక సంఘం నాయకుల వామపక్ష నాయకుల ఫోన్ల నెంబర్స్ లొకేషన్స్ ద్వారా ఇంటి వద్దకెళ్లి రాత్రి సమయాలలో హౌస్ అరెస్టు చేయటం నిర్బంధించటం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని హెచ్చరించారు.నిన్న ఆశాలను అరెస్టు చేసినందుకు నిరసనగా మధిర పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మండల ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. పలువురు ఆశాలు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓ.బి.జి.వైద్య పోస్ట్ నియామకం..

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ పరిధి లో ప్రసూతి మరియు స్త్రీ వైద్య నిపుణుల పోస్టు ఒకటి ఖాళీ కలదు. బాన్స్ వాడ లోని ఏరియా ఆసుపత్రిలో గల సీమాంక్ కేంద్రంలో పని చేయుటకు ఎం.బి.బి.ఎస్. తో పాటు ఓ.బి.జి./ గైనిక్ అర్హత కలిగి ఉండి ఆసక్తి గల వైద్య అభ్యర్థులు తేదీ.26.3.2025 నాడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, కలెక్టరేట్ రూమ్ నంబర్.105 , కామారెడ్డి లో మౌఖిక ఇంటర్వ్యూ కు మధ్యాహ్నం 3-00 కు హాజరు కావాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేయుచున్నారు...ఇట్లు.. డి.ఎం.హెచ్.ఓ.,కామారెడ్డి



## కేంద్ర మంత్రిని కలిసన కిసాన్

## మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతీ కిరణ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి న్యూఢిల్లీలోబీజేపీ జాతీయ అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జేపీ నడ్డాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షులు కేంద్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రివర్యులు జేపీ నడ్డానీ పార్లమెంట్ లోని వారి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసినారు.అదేవిధంగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ఉన్నారు.ఈ సందర్భంగా జేపీ నడ్డా మారుతీ కిరణ్ బూనేటికి పరిగి నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాల్సిందిగా సూచించారు

## గ్రామాలలో ఆగిపోయిన అభివృద్ధి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు కుంట్ల గూడెం గ్రామంలో సిపిఎం గ్రామ పోరు బాట కార్యక్రమంలో పాల్గొన్నకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుట్టు బడిందని అన్నారు గ్రామాలలో అనేక సమస్యలు ఆగిపోయినాయి ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం పడకేసిందని వీధిలైట్లు పరిశుభ్రత లేక కుక్కలు కోతులు బెడదతో పాటు ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ప్రత్యేక అధికారుల పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదని అదేవిధంగా కుంట్ల గూడెం గ్రామంలో ప్రైమర్ స్కూల్ పక్కన స్కూలు పిల్లలకు ఇబ్బందికరంగా స్కూలు పక్కనే ఉన్న ట్రాన్స్ పరం సమస్యను తక్షణమే గ్రామ అధికారి కార్యదర్శి కరెంటు ఏఈ,ఏడి తక్షణమే స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు అదేవిధంగా గ్రామంలో పెండింగ్ లో ఉన్న కుంట్లగూడెం నుంచి ఈదుల వాగు వరకు గత ప్రభుత్వాలు సాంక్షన్ అయిన డ్రైనేజీ సమస్యని ప్రజలకు ఇబ్బంది జరగకుండా ఈ సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలని అదేవిధంగా నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ఇచ్చిన హామీలల్లో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు రైతులకు రుణమాఫీ రైతుబంధు మహిళలకు 2500 పింఛన్ 2000 నుంచి 4000 వికలాంగులకు 3000 నుంచి 6000 లు గ్రామంలో ఫిలాయి పెళ్లి కాలువ నుంచి పిల్ల కాలువకునీళ్లు వదిలి కుంటలు చెరువులు నింపాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నారు.సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు నాయకులు యాట బాలరాజు శాఖ కార్యదర్శి కంచర్ల చిన్న రాజు గువ్వల చంద్రయ్య కంచర్ల సావుకారి రాజు గువ్వల నరసింహ మలబోయిన కృష్ణడివైఎఫ్ఐ నాయకులు జంగి లి సాయి గంగా దేవి రాజు కంచర్ల శంకర్ కంచర్ల వెంకటేశం గంగాదేవి లింగస్వామి శ్రీపతి వినయ్ కంచర్ల నందకిషోర్ గువ్వల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



## ఇకపై లైసెన్సులు రద్దు.పొన్నం ప్రభాకర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇకనుండి కఠిన చర్యలు తీసుకోకున్నట్లు పేర్కొన్నారు. పదే పదే ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఆ తర్వాత వాటిని ఇన్నటికీ పునరుద్ధరించమని, వారు తరువాత ఏవైనా వాహనాలు తీసుకుంటే వాటికి రిజిస్ట్రేషన్లు చేయమని హెచ్చరించారు. త్వరలోనే ప్రభుత్వం ఈ నిబంధనను అమలులోకి తీసుకు వస్తుందని, ఇందుకు సంబంధించి జీవో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. మంత్రి పేర్కొన్న ఈ నిర్ణయంతో నిబంధనల పట్ల నిర్లక్ష్యంగా వహించే వారికి భారీ షాక్ తగలనుంది. ఎనిసార్లు జరిమానాలు విధించినా కొందరు తీరు మార్చుకోవడం లేదని, అలాంటి వారిపట్ల ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పడం లేదని అధికారులు చెబుతున్నారు.



# యువత ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, హోమ్ ఎయిడ్ హెల్త్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతి,యువకులకు ఆర్థిక అక్షరాస్యత మరియు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు,బీమా సదుపాయాలపై యువత అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి కోట మధుసూదన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బ్యాంకులు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని ఆన్లైన్ ఆప్ లను నమ్మి యువత మోసపోవద్దని, చిన్న తరహా, స్వయం ఉపాధి రంగాల్లో శిక్షణ పొందిన యువతి,యువకులు ముద్ర వంటి బ్యాంక్ లోన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జన సురక్ష, పీఎం విశ్వకర్మ,ముద్ర,పీఎంఈజీపీ, పీఎం జీవన్ జ్యోతి,అటల్ పెన్షన్ యోజన,పీఎం ఎఫ్ఎంఈ,రాజీవ్ యువ వికాస్ వంటి పథకాలను వినియోగించుకుని రుణాలు పొంది వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అర్హులైన వారు రుణాలు పొంది ప్రభుత్వాలు అందించు వివిధ రకాల బీమా సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సిరిమల్లె నరేష్, జిఎంఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్,జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి, జిఎంఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయసముద్రం చెరువు సుందరీకరణ

### రాయసముద్రం చెరువులో గుర్రపు డెక్క ను తొలగించడానికి కృషిచేసిన కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మార్చి 25,రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డి రెడ్డి నగర్ కాలనీ నుంచి ఓల్డ్ రామచంద్రపురం వరకు ఉన్న రాయసముద్రం చెరువు చుట్టుప్రక్కల పిచ్చిమొక్కలు,కుప్పలు కొలది గుర్రపు డెక్క ఉండడంతో వాకర్స్ కి చాలా ఇబ్బంది కలుగుతుంది అని వాకర్స్ వినతిపత్రంలో ఇవ్వడంతో ఈరోజు జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ సురేష్,ఏఎంవోహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ పవన్,రాంకీ సూపర్వైజర్ విజయభాస్కర్ రెడ్డి మరియు సానిటేషన్,రాంకీ విభాగ సూపర్వైజర్స్,వర్కర్స్ తో పర్యటించి,సొంతనిధులతో జేసీబీ తెప్పించి చుట్టూ ఉన్న చిదురు,మట్టికుప్పలను దగ్గర ఉండి తొలగించి,చెత్తను జిహెచ్ఎంసి స్పెషల్ వెహికల్ లో తొలగింపు చేసిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .వారితో నవీన్ గౌడ్,కిరణ్ గౌడ్,రాములు యాదవ్,సంతు,చిగురు శ్రీను,వాసుదేవ్,యాదయ్య తదితరులు.



# ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ అవార్డు




CERTIFICATE
OF APPRECIATION
Certificate of Appreciation
This certificate is awarded to Sri B. Venkateshwarlu, PC - 3364, in recognition of your outstanding efforts in securing life conviction in Cr. No. 146/2019 of Nalgonda I town PS.
Your dedication and expertise ensured justice and strengthened community safety.
With gratitude and appreciation.
Date : 24-03-2025
Sri. Sharat Chandra Pawar, IPS
Superintendent of Police,
Nalgonda District.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గుర్రంపోడు..నల్లగొండ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బలుగూరి వెంకటేశ్వర్లు కు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఉత్తమ పర్ఫామెన్స్ అవార్డుతోపాటు ప్రశంస పత్రం అందజేశారు గతంలో నల్లగొండలో జరిగినటువంటి హత్య కేసులో దోషులకు శిక్ష పడేలా కోర్టుకు సరైన సాక్షాదారాలను సమర్పించారని కొనియాడారు కాగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని వెంకటేశ్వర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎస్పి కొలను శివరాం రెడ్డి తదితరులు ఉన్నారు

## సమావేశాన్ని విజయవంతం చేయండి



ప్రజా గొంతుక న్యూస్ మార్చి 25 కొండమల్లేపల్లి.నేడు బుధవారం చండూరు మండల కేంద్రంలోని రాజశ్రీ బ్యాంకెట్ హాల్లో నిర్వహించే తెలంగాణ వర్కింగ్ ఐ జే యు నల్గొండ జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి మండల ప్రెస్ క్లబ్ (డియుడబ్ల్యూజే) ప్రెసిడెంట్ ఏరుకొండ రాము కోరారు.ఈ సమావేశం ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతుందని దేవరకొండ డివిజన్ పరిధిలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ సమయానికి హాజరుకావాలని ఆయన సూచించారు. ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ కార్యక్రమంలో చర్చించడం జరుగుతుందన్నారు. అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు, హెల్త్ కార్డులు, విలేకరులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు వంటి వాటిపై చర్చించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఎం సత్యం, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ,ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టి యు డబ్ల్యూ జే -ఐ జే యు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ్ నారాయణ నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. యూనియన్ కు సంబంధించిన జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతుండడంతో విలేకరులకు సంబంధించిన ముఖ్య విషయాలు చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ సమావేశం భవిష్యత్ లో తలపెట్టబోయే కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. దేవరకొండ నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# రూ.55వేలకు శిశువు విక్రయం..

ఇద్దరిపై కేసు.. రూ.55వేలకు శిశువు విక్రయం.. ఇద్దరిపై కేసు..

కామారెడ్డి: ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ మగ శిశువును విక్రయించిన ఘటనలో కామారెడ్డి పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. శిశువును విక్రయించగా వచ్చిన డబ్బుల విషయంలో గొడవ జరగడంతో ఈ ఘటన వెలుగుచూసింది.ఎస్పీ రాజేష్ చంద్ర ఎస్పీ. తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం కామారెడ్డిలోని వీక్లీ మార్కెట్ సమీపంలో కొందరు వ్యక్తులు గొడవ పడుతున్నారన్న సమాచారంతో ఏఎస్సై రంగారావు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు విచారణ చేపట్టగా.. ఒకరికి పుట్టిన మగ శిశు వు వేరే వారికి అమ్మగా వచ్చిన డబ్బుల విషయంలో గొడవ జరుగుతుందని తేలింది. దీంతో పోలీసులు చైల్డ్ ప్రొటెక్షన్ అధికారికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకున్నారు.డీసీపీవో విచారణలో క్యాసంపల్లికి చెందిన పల్లపు రాజమణి-నర్సింలు దంపతులకు పుట్టిన మగ బిడ్డను ఈనెల 19న మధ్యవర్తులైన పిట్ల వెంకటి, రాములు సమక్షంలో రూ.55వేలకు సిరికొండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన భార్యాభర్తలకు విక్రయించారు. కామారెడ్డి పోలీసులు.విచారణ చేపట్టి శిశువును అక్రమంగా కొనుగోలు చేసిన వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకొని డీసీపీవోకు అప్పగించారు. శిశువును అమ్మిన వారితో పాటు మధ్యవర్తులు, కొన్నవారిపై కేసు నమోదు చేశారు. శిశువు రక్షించిన ఏఎస్సై రంగారావు. కానిస్టేబుల్ వెంకటేష్, హోంగార్డ్ బాలరాజు, ఏఆర్ పీసీ లక్ష్మణ్?లను మంగళవారం ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నార్

## బాచుపల్లిలో అక్రమ నిర్మాణాలపై

# తక్షణమే చర్యలు తీసుకోవాలి

-ఎన్ఎంసి కమిషనర్ కు రమణి మాల్యాల ఫిర్యాదు

ప్రజా గొంతుకకుత్బుల్లాపూర్నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగాసాగుతున్నాయని తీసుకున్న అనుమతులకు కడుతున్న అంతస్తులకు పొంతనే లేదని ఆశా ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మాల్యాల ఆరోపించారు. మంగళవారం బాచుపల్లి సాయినగర్ రెండు వేరువేరు అనుమతులు తీసుకొని ఒకే భవనంగా నిర్మించడమే కాకుండా జి ప్లస్ టు అనుమతులతో జిం5 అంతస్తుల అక్రమ నిర్మాణం, రోడ్డు ఆక్రమణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రమణి మాల్యాల కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.

# తెల్ల రేషన్ కార్డుదారులు అలర్ట్..

## ఈ పని చేయకుంటే ఏప్రిల్ నుంచి ఉచిత రేషన్ అందదు

### జిడబ్ల్యుఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనేక పథకాలకు ఆధార్ కార్డు,రేషన్ కార్డు లేదా బిపిఎల్ కార్డు అవసరం.మీ ఈ-కెవైసి ఇప్పటికే పూర్తయి ఉంటే,ప్రభుత్వం మీకు ఈ పథకం ప్రయోజనాలను అందించడం సులభం అవుతుంది.ఈకేవైసి చేయకపోతే ప్రభుత్వం అందించే రేషన్ ఆగిపోవచ్చు..రేషన్ కార్డ్ హోల్డర్లకు ఒక ముఖ్యమైన అలర్ట్.మీరు ఇప్పటివరకు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయకపోతే 7 రోజుల్లోపు దాన్ని పూర్తి చేయండి.లేకుంటే ఏప్రిల్ నుండి మీకు రేషన్ ప్రయోజనాలు లభించడం ఆగిపోతుంది.రేషన్ కార్డ్ హోల్డర్ నిర్దేశించిన తేదీలోపు కేవైసీ పూర్తి చేయకపోతే,అటువంటి సభ్యుల పేర్లు రేషన్ కార్డు నుండి తొలగించనున్నారు.ఆ సభ్యులకు ఆహార ధాన్యాల పంపిణీ లేకుండా పోతుంది.రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ చేయించుకోవడానికి వారి పీడీఎస్ దుకాణం లేదా డీలర్‌ను సంప్రదించవచ్చు.లబ్ధిదారుడు వేరే రాష్ట్రంలో నివసిస్తుంటే,ఆధార్ సీడింగ్ కోసం అతను తన సొంత రాష్ట్రానికి తిరిగి వెళ్లవలసిన అవసరం లేదు.లబ్ధిదారులు వారు ఉన్న చోట నుండి సమీపంలోని ప్రజా పంపిణీ వ్యవస్థ దుకాణానికి వెళ్లి ఈ-పిఓఎస్ యంత్రం ద్వారా ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయవచ్చు.ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం వల్ల అర్హత ఉన్నవారికి మాత్రమే ప్రయోజనం చేకూరుతుంది. నకిలీ రేషన్ కార్డు ఎవరి పేరు మీదైనా ఉంటే,దానిని తొలగించవచ్చు.ఈ కేవైసీ ప్రక్రియ కింద ప్రతి రేషన్ కార్డు సభ్యుడు తన పేరు,పుట్టిన తేదీ మొదలైన వాటిని తన ఆధార్ డేటాతో సరిపోల్చాలి.నకిలీ కార్డుల ఏరివేతలో భాగంగా దేశ వ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

# 'పది ' లీకేజీ నిందితుల అరెస్ట్... డి.ఎస్.పి శివరాంరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గుర్రంపోడు ....రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృ ష్టించిన పదవ తరగతి పేపర్ లీకే జీ నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో పే పర్ లీకేజ్ కి కారణమైన వ్యక్తుల ను అరెస్టు చేశామని ఎవరి ఒత్తిడి లేకుండా విచారణ నిష్పక్షపా తంగా, పారదర్శకంగా జరుగుతుం దని నల్లగొండ డిఎస్పి కొలను శివరాంరెడ్డి తెలిపారు. కేసు కు సంబంధించి నిందితుల వివరాలను ప్రకటన రూపంలో వెల్లడించారు.డీఎస్పీ తెలి పిన వివరాల ప్రకారం గత 21వ తేదీన పదవ తరగతి మొదటి (తెలుగు) పరీక్ష 09.30 గంటల నుండి 12.30 గంటల వరకు నిర్వ హించబడింది. ఈ పరీక్ష మొదలైన అరగంట తర్వాత వాట్స్ అప్ లో తెలుగు ప్రశ్నా పత్రము చక్కర్లు కొడుతు విషయం జిల్లా విద్యాశాఖ అధికారికి చేరింది. ఆ వెంటనే డిఇఓ ఎంఈఓ కు ఫోన్ చేసి వెం టనే విచారణ చేపట్టాలని ఆదేశించారు.ఎంఈఓ నకిరేకల్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలిక ల గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రూమ్ నంబర్ 8 వద్ద ఉదయం 9.50 గంటలకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి కిటికీ వద్ధకు వచ్చి పరీక్ష రాస్తున్న అమ్మాయి వద్ద ఆమె ప్రశ్నా పత్రము సెల్ ఫోనులో ఫోటో తీసుకుని వెళ్ళినాడని నిర్ధారిం చుకొని ఎంఈఓ పై అధికారులతో పాటు నకిరేకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఎంఈఓ ఫిర్యాదు మేరకు సిఆర్ నెంబర్ 77/2025 యూ / ఎస్ 318(2), 318(3), 353(2), 223 బి ఎన్ ఎస్ అండ్ సెక్షన్ 8 ఆఫ్ తెలంగాణ స్టేట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్ 1997 ప్రకారము కేసు నమోధు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో పోలీసులు మొత్తం 13 మందిని అదుపులోకి తీసుకొని విచారించా రు. ఇందులో నేరస్తులు ఏ 1 నుండి ఏ 4 వరకు, ఏ 6 నుండి ఏ 11 అండ్ %జజూ%1 అ%శీ%దరూ స్నేహితులు.పదవ తరగతిపరీక్షలకు హాజరయ్యే వారి బం ధువులకు అక్రమ మార్గాల ద్వారా ఎక్కువ మార్కులు రప్పించాలనే ఉద్దేశ్యంతో వా రందరూ కలిసి పరీక్ష మొదలైన తర్వాత ఎక్కడైనా ప్రశ్నా పత్రము దొరుకుతుందేమోనని వెతికారు. ప్రశ్న పత్రం దొరికిన వెంటనే జవా బులు వ్రాసి వారికి తెలిసిన వారికి ప్రశ్నలకు సమా ధానాలు అంధిం చి ఎక్కువ మా ర్కులు పొందాలనే ఉద్దేశ్యంతో ఏ1, ఏ 3, సిసిఎల్ 1 లు ముగ్గురు కలిసి నక్రేకల్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల వద్దకు ఉదయము 9.40 గంటలకు స్కూటి మీద వచ్చారు.అక్కడ గేట్ వద్ద అప్పటికే పోలీసు వారు వున్నంధున లోపలికి వెళ్ల డానికి వీలు కాక పోవడంతో వెంటనే వీరు ముగ్గురు స్కూల్ వెనుక వైపునకు వెళ్లారు. అక్కడ ఏ11 కూడా వుం డటంతో సిసిఎల్ 2 పాఠ శాల వెను క గోడ కిటికీ వైపు ఉన్న 1 వ అంత స్తులో రూము నెంబరు 8 లో పరీక్ష రాస్తుండగా అది గమనించిన ఏ1 1 అందులో పరిచయం ఉన్న వి ద్యార్థిని ఉండటంతో ప్రశ్నా పత్రాన్ని చూపిం చ మని సిసీఎల్ 2 సైగ చేయగా ఆమె అందుకు ఒప్పుకోగా వెంటనే సిసిఎల్ 1, ఏ1 ఇద్దరు కలిసి ఏ11 సహాయంతో అక్కడ ఉన్న ప్రహరీ గోడ ఎక్కి సిసిఎల్ 2 వున్న కిటికీ వద్ధకు వెళ్ళగా ఆమె ప్రశ్నా పత్రాన్ని చూపించింది.సి సిఎల్ 1 తన ఫోనులో తెలుగు ప్రశ్నా పత్రాన్ని ఫోటో తీసుకుని వెంటనే ఇద్దరు కింధికి దిగారు. ఆ ఫోటోలను సిసిఎల్ -1 నుండి మిగతా నేరస్తులకు ఒకరి నుండి ఒకరికి పంపుకోగా ఆ పేపర్ లో వున్న ప్రశ్నలకు ఏ4 ద్వారా స మాధానాలు తయారు చేసి వాటిని ఏ5 మూసి ఉన్న జీరాక్సు షాప్ లో జీరాక్సు తీసుకున్నారు. నే రస్తులు వారికి తెలిసిన వారికి ఇవ్వడానికి పరీక్షా కేంద్రానికి వెళ్ళ గా అక్కడ వున్న పోలీసు వారిని చూసి దొరికి పోతామేమోనని వె ళ్ళిపోయినారు.ఎంఈఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మొ త్తం 13 మందిని అదుపులోకి తీసు కొని విచారించి గత 23వ తేదీన నిందితులైన ఏ1 నుండి ఏ5, సిసి ఎల్ 1 (బాల నేరస్థుడు ) లను అరె స్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. మిగిలిన నిందితులపై విచార ణ కొనసాగుతుంది. కాగా మొత్తం 13 మంది నిందితుల్లో ఆరుగు రుని రిమాండ్ కు తర లించగా మరి ఆరుగురు పై విచారణ కొనసా గుతుంది ఒకరు పరా రీలో ఉన్నారు. మొత్తం 13 మం దిలో ఇద్దరు బాల నేరస్తులు ఉ న్నారని కేసు విచారణ నిష్పక్ష పాతంగా పార దర్శకంగా కొన సాగుతుందని డిఎస్పి తెలిపారు.నేరస్తుల వివరాలు ఇలా ఉన్నాయి ఏ1 చిట్ల ఆకాష్ , ఏ2 చిట్ల శివ తండ్రి సైదులు, ఏ 3బండి శ్రీను, ఏ 4 గుడుగుంట్ల శంకర్, ఏ5 బ్రహ్మదేవర రవిశంకర్, ఏ6 పోగుల శ్రీరాములు, ఏ7తలారి అఖిల్ కుమార్, ఏ8ముత్యాల వంశీ, ఏ9 పలాస అనిల్ కుమార్, ఏ 10 పళ్ల మనోహర్ ప్రసాద్ , ఏ11 రాహుల్ నకిరేకల్ పట్టణం పరా రీలో ఉండగా, సిసిఎల్ 1 బాల నేరస్థుడు ను జువెనైల్ బోర్డు ముం ధర హాజరు పర్చగా, సిసిఎల్ 2 (బాల నేర స్థుడు) ఉన్నాడు.

# బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రాలు స్వీకరణ



ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లు 420 హామీలతో తెలంగాణ ప్రజలను అభ్యపెట్టి అధికారంలోకి వచ్చి హామీలను నెరవేర్చక ప్రజలను మోసం చేసిన విధానాన్ని ఎండగడుతూ భారతీయ జనతా పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి దూడల భిక్షం గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్య పరుస్తూ ఈ 6 గ్యారంటీలను అమలు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రాలు స్వీకరించి మండల తహసీల్దారు ఆర్డిఓ కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విన్నవించే కార్యక్రమం నియోజకవర్గంలో కార్యక్రమం చేపట్టిన బిజెపి చౌటుప్పల్ మండలం గట్టుప్పల్ మండలం నాంపల్లి మండలాలలో ప్రారంభించడం జరిగినది .బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేసిన అనంతరం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయపరచకపోతే బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తాము. కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో తిరగకుండా చేయుటకు ప్రజలను చైతన్య పరుస్తాము ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మంతట అమలుపరిచి కాంగ్రెస్ నాయకత్వాన్ని ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజల ముందు తిరగకుండా చేస్తాము ముఖము చాటు వేసుకొనే పరిస్థితి వస్తుందని అన్నారు.వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మునుగోడు నియోజకవర్గం బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది ఈ కార్యక్రమంలో కంచర్ల గోవర్ధన్ రెడ్డి కైరంకొండ అశోక్ చినుకని మల్లేష్ యాదవ్ కట్ట కృష్ణ కదారి ఐలయ్య ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి బుడ్డ సురేష్ వంగాల రమాకాంత్ పగిళ్ల కిరణ్ రెడ్డి గోశిక నరహరి తదితరులు పాల్గొన్నారు

## యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం




శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 25 (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గారు అధ్యక్షతన ఈరోజు నల్లగండ్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ నాయకులతో 'రాజీవ్ యువ వికాసం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో,యువత సాధికారత మరియు ఆర్థికాభివృద్ధికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ,గౌరవ ముఖ్యమంత్రివర్యులు,గౌరవ మంత్రులు ఈ పథకం కోసం రు.6,000/-(ఆరు వేల కోట్ల) కేటాయించడం జరిగిందని అన్నారు.ఈ పథకం కింద,లక్ష రూపాయల వరకు రుణాలకు 80 శాతం సబ్సిడీ,రెండు లక్షల వరకు ఉన్నవారికి 70 శాతం సబ్సిడీ,మూడు లక్షల వరకు ఉన్న రుణాలకు 60 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.ఈ పథకం షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి), షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి), వెనుకబడిన తరగతులు (బీసీ),(ఈ.డబ్ల్యు.ఎస్) మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలను అందిస్తుందని.ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం,అర్హత కలిగిన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి 3 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని.దరఖాస్తుల పరిశీలన వచ్చే నెలలో ప్రారంభమవుతుందని మరియు ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు జూన్ 2న,తెలంగాణ నిర్మాణ దినోత్సవం రోజున రాయితీ రుణ మంజూరు పత్రాలు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,శ్రీమతి.రేణుక,మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి,బాప్పక నాగమణి,బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి,భాగ్యలక్ష్మి,మహిళ నాయకులు పార్వతి,పర్వీన్,జయ,ప్రియదర్శిని, అనిత,దుర్గ, శ్రీజ రెడ్డి,విజయ లక్ష్మి,నియోజకవర్గ నాయకులు శేఖర్ ముదిరాజ్,కావూరి ప్రసాద్, వీరేందర్ గౌడ్,కనకమామిడి నరేందర్ గౌడ్,వాసు,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,ఉరిటీ వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,పట్వారీ శశిధర్,సంగారెడ్డి,యాదయ్య గౌడ్,, నర్సింహ గౌడ్,లక్ష్మీ నారాయణ,ఖాజా,శివ,విష్ణు,సౌందర్య రాజన్,వాసు,కృష్ణ యాదవ్,కృష్ణ గౌడ్,విల్సన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి,వెంకన్న,శంకర్,వెంకటేష్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి,నర్సింహ రెడ్డి,చెన్నయ్య సాగర్,వెంకట్ సాగర్,అంజన్న సాగర్,అమరేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్,శివానంద్ రెడ్డి, ఆదిత్య,రాంబాబు,చందనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, సుధాకర్, యాదయ్య, సత్తి రెడ్డి,రెహ్మాన్,వెంకట్ రెడ్డి,సంజీవ రెడ్డి,శివ కుమార్,హనుమంతు, నర్సింహ,అంజి, రాంబాబు,వెంకట్ రెడ్డి,పొచ్చన్న, గణేష్,ప్రభు,బాబ్జి,హరి,మౌలానా,సర్దార్, నరేష్,అంజి, రవి,మల్లేష్,మహేష్,విష్ణు,కృష్ణ,ప్రభాకర్,కృష్ణ,సాజిద్,సయ్యద్ బాబా,భరత్,భీమ్ రావు,మోహన్ రెడ్డి,వెంకట్,ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు చంద్రమౌళి,వివేకానంద నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్,కార్తీక్ గౌడ్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న

# పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 25 (ప్రజాగొంతుక): రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీ,మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని %ూూజ% చైర్మన్ గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, శ్రీనివాస్ చౌదరి,తిరుపతి, ఖాదర్ ,కరీం, ముస్లిం సోదరులు , ఖాసీం, లియాకత్, ,అబ్దుల్ మోయిజ్, మీర్,మహమ్మద్,కరీం,అజిమ్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## 400 ఏండ్ల చరిత్ర ఉన్న కాళికామాత

# దేవాలయానికి హైడ్రాధికారులు నోటీసులు....

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా, ఆలయ భూములను అమ్ముకోవాలని వ్యవహరిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, హైడ్రాధికారులకు హెచ్చరికలు జారీ చేసిను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 25 (ప్రజాగొంతుక): ఈ రాష్ట్ర ప్రభుత్వం కన్ను గుడిసెల్లో నివసిస్తున్న పేద ప్రజల మీద అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే దేవాలయ భూములపై పడి సొమ్ము చేసుకోవాలని ఈ ప్రభుత్వం భావిస్తుంది ఎట్టి పరిస్థితుల్లో అమ్మవారి పూజలకు అగాతం కలవకుండా కాపాడుకుంటాం- ఇచ్చిన నోటీసులను వెంటనే హైడ్రా అధికారులు వెనక్కి తీసుకోవాలి- లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామిస్తామన్నారు.నానక్ రామ్ గూడ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి భక్తిశ్రద్ధలతో కొలిచే కాళికామాత అమ్మవారి ఆస్తులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చి హిందువుల మనోభావాలను, స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 వందల చరిత్ర ఉన్న ఆలయ భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందని సుప్రీంకోర్టు, హైకోర్టు, పరిధిలో ఈ ఆలయ భూములకు హైడ్రాధికారులు అత్యుత్సాహంతో నోటిసులిచ్చి స్థానిక ప్రజలను, అమ్మవారి దర్శనానికి వెళు తున్న భక్తులను ఇబ్బంది పెడుతున్నారు అన్న విషయం తెలుసుకుని అమ్మవారిని ఈరోజు స్థానిక నాయకులతో దర్శించుకుని స్థానిలకు ధైర్యం కల్పిస్తూ, ఆలయాల జోలికొస్తే హైడ్రా అయినా, ప్రభుత్వం అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరిస్తూ ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ అధిష్టానంతో చర్చించి పెద్ద ఎత్తున ఆలయ పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని హైడ్రాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు దర్శన్ సింగ్, కైలాస్ సింగ్, శివ సింగ్,కన్నయ్య లాల్, భారతీయ జనతా పార్టీ నాయకులు రాధాకృష్ణ యాదవ్,ఎల్లేష్ తిరుపతి, వరలక్ష్మి, కవిత, కిషన్ ,గోపాల్, సంకేశ్, బాలాజీ, మహేందర్, సుమన్,శూలాల్,అరుణ్, మొదలగురు పాల్గొన్నారు



## డిజిటల్ గోల్డ్ అంటే ఏంటి.

# ఇందులో ఎలా ఇన్వెస్ట్ చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
డిజిటల్ గోల్డ్ అంటే ఏంటి.ఇందులో ఎలా ఇన్వెస్ట్ చేయాలి.దీన్ని ఎవరు కొంటారు. ఇన్వెస్టర్లు లాభం ఎలా పొందాలి.. ఇలాంటి సందేహాలు చాలా మందిలో ఉంటాయి. కానీ డిజిటల్ గోల్డ్ ద్వారా బంగారం కొనుగోలు చేయడం అనేది అత్యంత సురక్షితమైన గోల్డ్ సేవింగ్స్ విధానం. ఇందులో మీరు డబ్బును బంగారం రూపంలో దాచుకోవడంతో లాభాలను సైతం బుక్ చేసుకోవచ్చు. వీలైతే మీకు కావాల్సిన బంగారం మొత్తాన్ని ఫిజికల్ గోల్డ్ రూపంలో హోం డెలివరీ పొందే వీలుంది.బంగారం ధర భారీగా పెరిగింది. మీరు ఫిజికల్ రూపంలో బంగారం కొనుగోలు చేయాలంటే కనీసం అరగ్రాము నుంచి కొనాల్సి ఉంటుంది. అంత కన్నా తక్కువ మొత్తంలో కొనలేరు. అలాగే ఫిజికల్ గోల్డ్ భద్రపరచడం చాలా కష్టమైన ప్రక్రియ ఈ నేపథ్యంలో డిజిటల్ గోల్డ్ అనేది సురక్షితమైన బంగారం కొనుగోలు ప్రక్రియగా చెప్పవచ్చు. ఎందుకంటే డిజిటల్ గోల్డ్ ద్వారా మీరు కనీసం 1 రూపాయి నుంచి బంగారం కొనుగోలు చేసే చాన్స్ ఉంటుంది. ఉదాహరణకు ఈ రోజు 10 గ్రాముల బంగారం రూ. 90,000 ఉన్నా పర్లేదు. మీరు ఒక రూపాయికి ఆ రోజు ధరకు ఎంత బంగారం వస్తుందో అంత బంగారం మీపేరిట డిజిటల్ వాలెట్ ఓపెన్ చేసి అందులో జమ చేస్తుంటారు. డిజిటల్ రూపంలో బంగారం కొనుగోలు ప్రక్రియ సురక్షితమైనది. ఈ పద్ధతిలో మీరు 24 క్యారట్ల శుద్ధమైన బంగారం కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. పేటియం. గూగుల్ పే, ఫోన్ పే,వంటి ఫిన్ టెక్ యాప్స్ ఇతర కంపెనీలతో కలిసి ఈ డిజిటల్ గోల్డ్ సర్వీసులను అందిస్తున్నాయి.



## శ్రీ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 25: మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో శ్రీ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో పాల్గొన్న మెదక్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దపులి రవి , సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి, యువ నాయకులు అశోక్ సాదుల , మాజీ సర్పంచ్ పనసా రెడ్డి , సీనియర్ నాయకులు నాగేందర్ రెడ్డి , ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ , శేఖర్ గౌడ్, శ్రీనివాస్ మరియు బీజేపీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ను అభినందించి ఘనంగా సన్మానించిన ఏసీపి నందిరాం నాయక్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):శిక్షలు శాతం పెరిగేందుకు కోర్టు సిడిఓఎస్ విధులే కీలకమని మట్వాడ కోర్టు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ నిరూపించాడు.ఆయన విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తూ ఆయన నోటిస్ లో ఉన్న ప్రతి కేసులో సాక్షులను విచారణలో భాగంగా కోర్టులో హాజరు పరుస్తూ పలువురికి శిక్షలు పడేలా చేశారు.పోచమ్మ మైదాన్ సెంటర్లో జరిగిన పూజారి సత్యనారాయణ హత్య కేసులో కోర్టు దోషికి యావజీవ జైలు శిక్ష విధించిన విషయం అందరికీ తెలిసిందే.ఈ కేసులో శ్రీనివాస్ అత్యుత్తమ విధులు నిర్వహించారు.అంతేకాకుండా ఫోక్సో కేసులో సైతం అత్యుత్తమ విధులు నిర్వహించి దోషికీ శిక్ష పడేలా విధులు నిర్వహించారు. ఆయన నోటీస్ కి తప్పు జరిగిందని వస్తే చాలు సాక్షాలను సాక్షులను ఎవరు తప్పుదోవ పట్టించకుండా చట్టంలో అందరూ సమానమేనని చట్ట పరిధిలో చట్టం నుంచి ఎవరు తప్పించుకోలేరని విధులు నిర్వహిస్తూ ఉన్నత అధికారులతో ప్రశంసలు పొందుతున్నారు.తాజాగా ఆయనను డిసిపి సెంట్రల్ జోన్ షేక్ సలీమా,వరంగల్ ఏసిపి నందిరాం నాయక్,మట్వాడ సిఐ తుమ్మ గోపి,ఎస్సైలు,తోటి కానిస్టేబులు,హెడ్ కానిస్టేబుల్ పలువురు అభినందించి ఘనంగా సన్మానించారు.ప్రతి పోలీస్ స్టేషన్లో ఇలాంటి పోలీస్ ఒక్కరు ఉంటే సామాన్యులు న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమం.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 25:మెదక్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ ప్రాజెక్టు శివంపేట్ మండలంలోని కొంతనపల్లి గ్రామంలోని మల్లన్న జాతరలో ప్రాజెక్టు సిడిపిఓ హేమా భార్గవి మేడం గారి, ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన నంబర్ 181, పిల్లలకు సంబంధించిన1098 గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ గురించి, బాల్య వివాహాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సులోచన కూడా పాల్గొనడం జరిగింది.





## మెదక్ పట్టణంలో హరీష్ రావు పత్రిక సమావేశం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 25 : సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు,నిర్వహించిన పత్రిక సమావేశంలో వారితో పాటు కౌన్సిల్ సభ్యులైనటువంటి సేరి సుభాష్ రెడ్డి,మధుసూదనాచారి,మాజీ కౌన్సిల్ సభ్యులు ఫారూఖ్,పద్మాదేవేందర్ రెడ్డి,తదితరులు మొత్తము మెదక్ పట్టణంలో పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో శివంపేట మండలం చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, మరియు చంద్ర గౌడ్,శివంపేట గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ అయ్యప్ప దేవాలయానికి చేరుకున్న

### శబరిమల అయ్యప్ప దేవాలయ ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ.. కంఠరు రాజీవరు తాంత్రి స్వామి..



ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో నందిగామ మండల కేంద్రంలో అయ్యప్ప దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా నిర్వహిస్తున్న అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి కేరళలోని శబరిమల అయ్యప్ప ప్రధాన పూజారి రాజీవరు తాంత్రి స్వామి గారు ఈరోజు మంగళవారం నందిగామ అయ్యప్ప దేవాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గురుస్వామి గిరీషన్ నాయర్ అతని బృందం రాజీవర్ స్వామికి ఘనంగా స్వాగతం పలికారు. నేడు, రేపు అయ్యప్ప దేవాలయంలో ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు రాజీవరు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు దేవాలయం కమిటీ సభ్యులు తెలిపారు. రేపు జరిగే ప్రతిష్ట కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని దేవాలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.



## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన...జడ్జి శ్రీమతి గంటా కవిత దేవి

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 25 గద్వాలజిల్లా మంగళవారం జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతి సౌకర్యాలను పరిశీలించారు. మరియు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనము ఇవ్వాలన్నారు. జడ్జి చొరవతో ప్రభుత్వ అధికారులు స్పందించి వంటశాలను, బాత్రూమ్స్ నిర్మాణాలు జరగటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇంకను పాఠశాల ప్రధాన ప్రహరీ గోడ మరియు కిటికీలు ఏర్పాటు గురించి నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సందర్భంగా తెలియజేశారు.

## జర్నలిస్టులు ఉద్యమానికి బిఆర్ఎస్ పార్టీ తరపున తన సంపూర్ణ మద్దతు తెలిపిన వనమా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలోనే జరరిస్టులకు ఉచితంగా స్థలాన్ని మంజూరు చేసింది మాజీ మంత్రి వనమా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన కోరిక ఉచిత ఇంటి స్థలాలను వెంటనే కేటాయించాలి మాజీ మంత్రి వనమా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు స్థలం కేటాయించుకుంటే జర్నలిస్టులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం మాజీ మంత్రి వనమా ఉద్యమంలో భాగంగా ఈరోజు బస్టాండ్ సెంటర్లో జర్నలిస్టు వంట వార్పు కార్యక్రమనికి విచ్చేసి తన సంపూర్ణ మద్దతు తెలియజేసిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్.మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్,మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు,మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా,మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, రుక్మాందర్ బండారి,వేముల ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్వాల సత్యం, సత్యనారాయణ (సంపు),అడ్వకేట్ సాదిక్, నవతన్, నాగబాబు,నిజం,శివ,జానీ, కరాటే శీను, మునిలా,తూంపూరు ప్రసాద్, వినోద్, తొగర రాజశేఖర్, దూడల కిరణ్, సురేందర్,ఆవు నూరి చంద్రయ్య,పల్లెపు రాజు బొమ్మిడి రమాకాంత్, బుందుగల శ్రీధర్, కొయ్యాడ శీను,లచ్చిరం, కంచర్ల రామారావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రికేటీఆర్ఎమ్మెల్యే వివేక్ లను కలిసిన నర్సింహా ముదిరాజ్

ప్రజా గొంతుకకుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ జగద్గిరిగుట్ట డివిజన్ సీనియర్ నాయకులు దొంతి నర్సింహా ముదిరాజ్ తన జన్మదినం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో మాజీ మంత్రి కేటీఆర్ ను, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, శాసనసభ విప్ కేపీ. వివేకానంద్ లను కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు నర్సింహా ముదిరాజ్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు








## లింగంపల్లి లో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి వీధి నాటకం ఆర్థిక సహాయం అందించిన పరిగి ఎమ్మెల్యే

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్వటి అశోక్ కుమార్

ప్రజా గొంతుక,చౌడాపూర్:చౌడాపూర్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామపంచాయతీ లో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి వీధి నాటకం నిర్వహించడం జరిగింది.వీధి నాటకానికి తమ వంతు సహాయంగా 25 వేల రూపాయలు పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి తాను అందుబాటులో లేనందున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్వటి అశోక్ కుమార్, మండల నాయకుల చేత 25 వేలు నగదు ను వీధి నాటకానికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్వటి అశోక్ కుమార్ మాట్లాడుతూ అంతరించి పోతున్న వీధి నాటకాలకు కొందరు కళాకారులు జీవం పోస్తున్నారు.నేటి సమాజంలో టీవీ,సినిమాలు, సీరియళ్లపై మోజు పెరిగినా వీధి నాటకాలకు ఉండే క్రేజ్ మాత్రం తగ్గడంలేదు.భారతీయ సంస్కృతీసంప్రదాయాలు ప్రతిబింబించేలా నాటకాలు ఉంటుండటంతో చాలా మంది వాటిని చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు.గ్రామాల్లో కొంతమంది వీధి నాటకాలను ప్రత్యేకంగా నేర్చుకొని గ్రామస్తులు,కుటుంబసభ్యుల మధ్య ప్రదర్శించడం చాలా ఆనందాన్ని ఇస్తుంది.గ్రామాల్లో నేటికీ కళలపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.కళాకారులకు తగిన ప్రోత్సాహం అందిస్తే వారు తమ కళను మరింత ప్రదర్శించే అవకాశముంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు నరసింహ నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్,యువనాయకుడు శ్రీశైలం,గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణయ్య,మేకల రాములు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయం

### బీశ్వ క్రిష్ణయ్య ఉద్యోగ పదవి విరమణ సన్మానోత్సవం

ప్రజా గొంతుక/షాద్ నగర్రంగారెడ్డి జిల్లా, ఫరుక్నగర్ మండలం, రాయికల్:లి ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల ప్రభావం అమరం అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాయికల్ గ్రామంలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా దీర్ఘకాలం సేవ చేసిన బీశ్వ క్రిష్ణయ్య గారి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీశ్వ క్రిష్ణయ్య గారిని గౌరవించారు. లిగురువుల సేవ అమూల్యమైనది:లి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, “ఉపాధ్యాయులు సమాజానికి వెలుగునిచ్చే దీపాలు. బీశ్వ క్రిష్ణయ్య గారు తన జీవితకాలం పాటు విద్యార్థుల భవితవ్యాన్ని రూపొందించడంలో అనుకూల పాత్ర పోషించారు” అని ప్రశంసించారు. అతని నిష్ఠాగల సేవకు సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీశ్వ క్రిష్ణయ్య గారికి శాలువా, స్మృతి చిహ్నాలు అందజేసి గౌరవించారు. అతను తన ఉపాధ్యాయ జీవితంలో అనుభవించిన సుఖదుఃఖాలను పంచుకున్నారు. విద్యార్థులు, సహోద్యోగులు మరియు గ్రామస్థుల నుండి అందుకున్న ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖులు పాల్గొన్నారులికే. శారద సభాధ్యక్షులు) – జయ్యమ్మలిలి (హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని) వెంకటప్పయూటీఫ్ జిల్లా అధ్యక్షులు) – బక్కన యాదవ్లిలి (%భూజూ% ఛైర్మన్–బిశ్వ రామక్రిష్ణ, అరుణ వెంకట్ రెడ్డ మాజీ ఎంపీటీసీలు,నాయకులు విష్ణు గౌడ్, వెంకటేష్, శ్రీను తదితరులు, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మండల రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లను మహిళా రైతులకు సబ్సిడీపై అందజేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు.మండలానికి 5బ్యాటరీ స్ప్రేయర్లు,5 పవర్ స్ప్రేయర్లు, 3రోటవేటర్స్, 2డిస్క్ హారో,1 విత్తన మరియు ఎరువులు వేసుకొనే యంత్రం 1బ్రష్ కట్టర్, 1పవర్ టిల్లర్,ను 40 శాతం సబ్సిడీ మీద మంజూరు చేయటం జరుగుతు%శీ%దని కావున ఆసక్తి గల వారు ఈ నెల 27 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ...దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫారం తో పాటు పట్టా పాస్ బుక్ ,ఆధార్ కార్డు జీరాక్స్ జతపరిచి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందచేయాలని వెల్లడించారు

# మున్సిపల్ ఆదాయం పెంచుకొని పట్టణాభివృద్ధికి కృషి చేయాలి





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఅనవసర ఖర్చులు తగ్గించి, మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో 3 మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మున్సిపల్ ఆదాయ వనరుల పై కౌన్సిల్ సమావేశంలో చర్చ నిర్వహించి ఆదాయాన్ని పెంచుకునేందుకు తీసుకోవలసిన చర్యల పై దృష్టి సారించాలని అన్నారు. మన మున్సిపల్ పరిధిలో ఆదాయాన్ని పెంచుకున్నప్పుడే మన వార్డులు డివిజన్లలో మరింత అభివృద్ధికి అవకాశం ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఆదాయం పెంచుకున్న సందర్భంలో మనకు కావాల్సిన అభివృద్ధి సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ 100% పన్ను వసూలకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం పట్టణాలను సుందరంగా, ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందనీ, ఇంకను ఆదాయ మార్గాలు పెంచుకున్నప్పుడు పలు రకాల, మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలిపారు. పట్టణాలలో ఆదాయం మార్గాలు పెంచుకునేందుకు పన్నుల అవసరమైన చోట రీ -అసెస్మెంట్ చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యయాలు తగ్గించుకుంటూ, ఆదాయాన్ని జాగ్రత్తగా వాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలనీ తెలిపారు. పట్టణాలలో ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టాలని , ప్రజల మౌలిక వసతుల కల్పన పనులకు ముందుగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బాగం నాగేశ్వరరావు గృహం నందు జరిగిన కార్యక్రమానికి హాజరైన తుంబూరు దయాకర్ రెడ్డి, డా.కోట రాంబాబు....

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం గోవిందాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగం నాగేశ్వరరావు గృహం నందు ఉప్పలమ్మ తల్లి దేవత కొలుపు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రేమ విందు కు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో టి ఏ సి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి, దేవరపల్లి అనంతరెడ్డి, మందదపు తిరుమలరావు, మంధడపు శ్రీను, కన్నెబోయిన సీతారామయ్య, మంధడపు నాగేశ్వరరావు, ఆక్కినపల్లి నాగేశ్వరరావు, చిలకా సత్యం చిలకా చివ, వూటుకూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులపై నిరసన

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద ఆశా వర్కర్లపై పోలీసుల లాఠీచార్జ్, అక్రమ అరెస్టులను నిరసిస్తూ మంగళవారం దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు ప్రధాన కూడలి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య ఆశా వర్కర్లకు సంఘీభావం తెలుపుతూ, ఇందిరా పార్క్ వద్ద శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనంగా నెలకు 18 వేల రూపాయలు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అంటూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఆనాడు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా అర్హులైన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని, ఉద్యోగరీత్యా అనేక సమావేశాలకు హాజరవుతున్న ఆశా కార్యకర్తలకు టీఏడీఏలు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సిఐటియు మండల కన్వీనర్ కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి, పాల్గొన్న ఆశా వర్కర్లు పి శిరోమణి ,రమణ, ఉమ, సునీత, మీనాక్షి ,జానకి, కృష్ణవేణి, తులసి, రమాదేవి, విజయలక్ష్మి ,జ్యోతి,లక్ష్మి, చెల్లమ్మ ,మునేమ్మ తదితరులు పాల్గొన్నారు.




# నేడు జరిగే కామ్రేడ్ ధర్మ భిక్షం 14వ వర్ధంతిని జయప్రదం చేయండి

సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అట్టడుగు, అణగారిన, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మభిక్షం విగ్రహం ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద నేడు 9:30 నిమిషాలకి జరుగు 14వ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మంగళవారం ధర్మ భిక్షం భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా, మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికై చట్టసభలల్లో గళం విప్పిన మహనీయులు కామ్రేడ్ ధర్మ భిక్షం అని తెలిపారు. నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా తుపాకి చేతబట్టి అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి అని చెప్పారు. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గీత కార్మికుల హక్కుల కొరకు, రాజీలేని పోరాటం చేసిన యోధులు అని పేర్కొన్నారు. సోమవారం సిపిఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సూర్యాపేటకు ధర్మభిక్షం పేరు పెట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం హర్షణీయమని, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని రాష్ట్రంలో, ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని నిరాడంబరమైన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన కామ్రేడ్ ధర్మ భిక్షం పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కూన%శీ%నేని సాంబశివరావు కు సిపిఐ పట్టణ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వర్ధంతికి కార్మికులు, కర్షకులు, మేధావులు, అభిమానులు, గీత కార్మికులు, పార్టీ శ్రేణులు యువజనలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, బొమ్మ గాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దేశ గాని హేమలత, అయితగాని కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ధర్మ భిక్షం వర్ధంతిని జయప్రదం చేయండి

జిల్లా గీత పనివారాల సంఘం గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రజల మనిషి, తన జీవిత కాలాన్ని ప్రజా ఉద్యమాలకు, ప్రజా సమస్యల పరిష్కారానికి, అంకితమిచ్చి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కామ్రేడ్ స్వర్గీయ ధర్మభిక్షం 14వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని జిల్లా గీతా పని వారాల సంఘం గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గీత కార్మికుల గుండెల్లో ధైర్యం నింపి లక్షలాది గీత కార్మికులను నొసట కొత్త గీత గీసిన భీష్మాచార్యుడు ధర్మం భిక్షం అని తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో గీతా పనివారాల సంఘాన్ని స్థాపించి, ఈ వృత్తిని పరిశ్రమగా అభివృద్ధి చేయాలని సంకల్పించిన మహానేతని చెప్పారు. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా, మూడు పర్యాయాలు శాసనసభ్యునిగా, ఎన్నికై ప్రజల హక్కుల కొరకు ఉద్యమించిన నాయకులని తెలిపారు. జీవితకాలం ప్రజా సమస్యలే ఎజెండాగా, గీత కార్మికుల హక్కుల సాధనకై ఎనలేని కృషి చేశాడని చెప్పారు. ధర్మ భిక్షం లక్షలాది గీతా పనివారాల గుండెలకు జెండా అయ్యాడని పేర్కొన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, గీత కార్మికులు తరలిరావాలని కోరారు.



# పేద ముస్లిం లకు రంజాన్ తోఫా అందజేసిన

ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మికాంత్

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి25) సూర్యాపేట: రంజాన్ పర్వదినం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని పదిమంది నిరుపేద ముస్లిం లకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి, సామాజిక సేవాతత్పరులు చల్లా లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మికాంత్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు తనవంతు సహాయంగా రంజాన్ తోఫా (నిత్యావసర వస్తువులు) ఇస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, జానకిరాములు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 27న జాబ్ మేళా నిర్వాహన జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజిల్లాలోని నిరుద్యోగ యువకులకు అపోలో ఫార్మసీ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 27న గురువారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థలో 50 ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ పోస్టు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్ ట్రైనింగ్ ఫార్మసిస్ట్ పోస్టులకు బీఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా,ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ పోస్ట్ లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 35 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మార్చి 27న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8247656356, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.




# షాద్‌నగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి సమావేశం

ముఖ్య అతిథులుగా ఏసీపీ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి



ప్రజా గొంతుక/షాద్ నగర్రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణం లోని బుగ్గారెడ్డి గార్డెన్ లో టౌన్ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రంజాన్, ఉగాది పండుగల సందర్భంగా శాంతి సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా హిందూ, ముస్లిం మతపెద్దలు, యువకులు పాల్గొని సామాజిక ఐక్యత, మత సామరస్యంపై చర్చించారు. వారు మాట్లాడుతూ షాద్‌నగర్ ప్రాంతంలో మతపరమైన వివాదాలు ఎప్పుడూ జరగలేదని, ప్రజలు శాంతి, ఐక్యత, ప్రేమతో జీవిస్తున్నారని వివరించారు. రంజాన్, ఉగాది పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఏసీపీ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి మాట్లాడుతూ హిందూ, ముస్లిం సోదరులకు రంజాన్, ఉగాది పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగల సందర్భంగా పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ సహాయ సహకారాలు ఉంటాయని, ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు, దేవాలయాలు, మస్జిద్‌ల వద్ద లైటింగ్, పరిశుభ్రతపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ శాంతి సమావేశంలో బీజేపీ నాయకులు అందె బాబయ్య, బెంది మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, రబ్ జామి, ప్రశాంత్, సయ్యద్ మాసూద్ ఖాజీ, ఆశ్రఫ్ హుస్సేన్, జమృద్ ఖాన్, సర్వర్ పాషా, ముబీన్ గోరి, అసద్ అలీ, వీర్లపల్లి అన్వార్, మాజీ సర్పంచ్ సలీం, పెంటనోళ్ల నర్సింహా, బిలాల్, జఫర్, ఆమెర్, అజ్జు, మున్నా, యూనుస్, మహబూబ్, అలీమ్ సఖిబ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మంగళవారం శ్రీ అలివేలు మంగ పద్మావతి %యఅ%సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు. మంగళవారం స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, నవగ్రహ పూజ కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. ఉదయం 10:30 కు స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి, 11:30 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చింతల దామోదర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మండల మరియు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా గౌడ్, పాల్గొని స్వామివార్లకు కన్యాదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ఉష్కాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి కానుగు శేఖర్ ముదిరాజ్ సహాయ కార్యదర్శి తొర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి తొర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శులు ఎలుక రాజు మల్లేష్ , గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు ఉదరి యాదయ్య, అనంతుల నరసింహ, నకిరేకంటి శ్రీశైలం, చెవ్వగొని మహేష్, చామకూర రాజయ్య, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఎదునోజు చంద్రశేఖర్ చారి, ధర్మకర్తలు బత్తుల శ్రీశైలం గౌడ్, బోయ రామచంద్రం బడుగు మాణిక్యం పాలడుగు వెంకన్న, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఊదరి మారయ్య, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి, చిక్క నరసింహ, నాంపల్లి శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, దాచపల్లి రాజు, నల్ల గణేష్, ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# చట్టబద్ధంగా మంచిగా పని చేసినప్పుడు

# తప్పక గుర్తింపు వస్తుంది..

## – పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుగుల్ల వీరేశం నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపి లు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. సిపి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలని మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి, ఎస్సీ , ఎస్టి, కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ, సిసి కెమెరాలు జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుంది అని అదే ప్రజలతో మంచి సత్సంబంధాలను కొనసాగిస్తే బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుంది అని అన్నారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారు, ప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలి, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలి. అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుంది అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలి. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించాలి కేసులు నమోదు చేయాలి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి

# రూ.5,01,116/- విరాళం

### షాద్‌నగర్ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందజేస్తున్న మధుసూదన్ రెడ్డి





ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో / రాజమోని రవీందర్ గౌడ్ఆధ్యాత్మికత ప్రపంచ శాంతికి మార్గదర్శకమని, అందుకే దేవాలయాల అభివృద్ధి కోసం తన వంతు సహాయం అందిస్తున్నట్లు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా, ఈ నెల 26వ తేదీన అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం మధుసూదన్ రెడ్డి రూ. 5,01,116/- లక్షల భారీ విరాళాన్ని అందించారు. ఈ విరాళానికి సంబంధించిన చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేసిన మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, తనకు ఆధ్యాత్మిక భావన ఎక్కువగా ఉండడంతో ఆలయాల నిర్మాణానికి సహాయంగా నిలుస్తున్నట్లు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, ఉమ్మడి మండలాల్లో ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్టర్ మామిడి యుగంధర్ రెడ్డి, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, బి. లక్ష్మయ్య స్వామి, హరి జీవన్ స్వామి, శేఖర్ రెడ్డి స్వామి, మాజీ సర్పంచులు జట్ట కుమార్, రవి నాయక్, బోకుల రాజు, నాగేందర్ రెడ్డి, నరసింహా రెడ్డి, పాపిరెడ్డి, జయేందర్ రెడ్డి, చిర్రా రాజు, అశోక్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీరాములు, శంకర్ నాయక్, దర్శన్ నాయక్, అలాగే అయ్యప్ప భక్తులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సార్.. నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం..

### క్యాన్సర్ బాధితుడి మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :- "సార్.. నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలని కలగన్నా.. నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సార్" క్యాన్సర్‌తో పోరాడుతున్న ఓ యువకుడి మాటలివి. వింటే మనసున్న ప్రతీ మనిషికీ గుండె చెమర్చక మానదు. ఈ మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు పెట్టుకున్నారు. భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గం లోని పలిమేల మండలం సర్వాయ్ పేట గ్రామానికి చెందిన భౌత్ నితిన్ కాన్సర్ తో బాధపడుతూ.. హైదరాబాద్‌లోని స్పర్శ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఆసుపత్రికెళ్లి పరామర్శించారు. నేనున్నానని ఆయన భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నితిన్ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న శ్రీధర్ బాబు.. అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి అతని కోరికను నెరవేర్చారు. సొంతన్నగా వెంట నిలుస్తానని, ఏ అవసరమున్నా నేరుగా నన్ను సంప్రదించండి అంటూ నితిన్ తల్లిదండ్రులకు మంత్రి శ్రీధర్ బాబు ధైర్యం చెప్పారు.




# వేదాన్ష్ రెడ్డి ని అభినందించిన

# చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 25:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన బుట్టం గారి వేదాన్ష్ రెడ్డి తండ్రి మైపాల్ రెడ్డి శభాష్ పల్లి సత్యం విద్యాలయంలో 5వ తరగతి చదువుతూ పై చదువుల కొరకు నవోదయ ఎగ్జామ్ రాయడం జరిగింది.అందులో వేదాన్ష్ కి స్వీట్ రావడం జరిగింది. వేదాన్ష్ ని చింతల వెంకట్రాంరెడ్డి అభినందనలు తెలపడం జరిగింది.రాబోవు ఉన్నత చదువులు చదివి గ్రామానికి మండలానికి జిల్లాకు మంచి పేరు తేవాలని తెలుపడం జరిగింది. ఉన్నత చదువులకు ఎలాంటి సహకారాలు అందించడానికి నేనెప్పుడు సిద్ధంగా ఉంటానని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నారు.




# సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో

# సైబర్ మోసాలపై అవగాహన సదస్సు ...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంరామగుండం వీటీసీ (ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్) గోదావరిఖని లో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ ఏ. శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు బెట్టింగ్ లు, డిజిటల్ అరెస్ట్, ముల్టీలెవెల్లింగ్ మార్కెటింగ్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, %ఞఞ. ఏఎవతీఏతీఅఎవ. స్త్రశీఐ.ఱఅ%, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా %ష్ట్రజూం://ఏఎవతీఏతీఅఎవ.స్త్రశీఐ.ఱఅ%/ ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్ లకు సూచించారు. అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, శేక్ రియాజ్, పెద్దల సంతోష్, కానిస్టేబుల్స్, కీర్తి వెంకటేష్, తిరుపతి మరియు నిమ్మతి శ్రీనివాసు పాల్గొన్నారు.




### ప్రైవేట్ దయాగ్నో సిస్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన..

## – డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకల్ల వీరేశంజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి పెద్దపల్లి టౌన్ లోని ప్రైవేట్ దయాగ్నో సిస్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతి నగర్ లోని లక్ష్మి శ్రీనివాస దయాగ్నొస్టిక్ అండ్ ఇమేజింగ్ సెంటర్, కమాన్ రోడ్ లైన్ లో గల ప్రైమ్ దయాగ్నొస్టిక్ సెంటర్ లను తనిఖీ నిర్వచించారు. రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు. గత తేది లలోని ఇమేజింగ్ లను కూడా చూశారు. "పుట్టబోయేది ఆడబిడ్డా, మగ బిడ్డా అని ఇక్కడ చెప్పబడదు, అది చట్ట రీత్యా నేరం" అని బోర్డు లు అందరకి అగుపడేలా పెట్టాలి అని అన్నారు. తదనంతరం నక్షత్ర కంటి దవాఖానా, మల్లికార్జున హాస్పిటల్, తిరుమల హాస్పిటల్, అనీస్ హోమియో క్లినిక్ లను తనఖి చేశారు. చిన్న లోపాలు ఉంటే సరిచేసుకోవాలి అన్నారు. అట్టి వాటికి నోటీసు ఇస్తాం అని అన్నారు. ప్రైస్ లిస్ట్ ప్రకారం మాత్రమే ఫీజు తీసుకోవాలి అని అన్నారు. అగ్నిమాపక చర్యలో భాగంగా ఫైర్ ఎక్స్టింగ్ విషర్ లను గోడకు బిగించాలి. వాటిలోని గ్యాస్ ను ఎక్స్పైర్ కాగానే కొత్త గ్యాస్ నింపించాలి అని అన్నారు. బయో మెడికల్ వేస్టేజ్ ను ప్రాపర్ గా డిస్పోజ్ చేయాలి అని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలి అని అన్నారు లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజా గొంతుక

బుధవారం 26 మార్చి2025

# పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మరణం

## క్రైస్తవ ప్రపంచానికి తీరని లోటు

## :ఎస్ డి ఎల్ విజయ్ దళపతి




ప్రజా గొంతుక ప్రతినిధి ఖమ్మం దైవ సేవకులు ప్రవీణ్ ప్రగడగల చాలా సంవత్సరాలు నుండి టీవీ ప్రసంగికులుగా మనకందరికీ పరిచయమైన వారు అంచలంచలగా ఎదుగుతూ క్రైస్తవ సమాజాన్ని ఆత్మీయంగా చైతన్య పదంలో నడిపించిన నమ్మకమైన క్రీస్తు సువార్తికులు ఆయన కాలమరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటు అలాంటి దైవ సేవకులు కోల్పోవడం దురదృష్టకరం పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మరణం యాక్సిడెంట్ లేదా హత్యనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం క్రైస్తవ సమాజానికి తెలియజేయాలని ఈ యొక్క కేసును సిబిఐ కి అప్పగించాలని ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎస్ డి ఎల్ విజయ్ దళపతి డిమాండ్ చేస్తున్నాడు. పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల కుటుంబం ఆదరణ కొరకు అందరూ ప్రార్థించాల్సిందిగా కోరుతున్నాడు



## ఆశల పట్ల ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలి.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 25, (ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): రాష్ట్ర ప్రభుత్వం తమకు ఎన్నికల లో ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్ వేతనం 18000 వేల రూపాయలు,చెల్లించాలని సిఐటియు , ఆశా వర్కర్లు మంగళవారం మర్రిగూడ లో నిరసన తెలిపారు. ఆశా వర్కర్లు మాట్లాడుతూ. ఆశలను అర్ధరాత్రులు అరెస్టు చేయడం గృహనిర్బంధించడాని,ఆశా వర్కర్స్ యూనియన్ ,సిఐటియు కార్మికులు తీవ్రంగా ప్రభుత్వాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ మండల అధ్యక్షులు కార్యదర్శులు, మట్టం భాగ్యమ్మ ,జంపాల వసంత తదితరులు పాల్గొన్నారు.



## అధికారులతో తహసిల్దార్ సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 25 ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మర్రిగూడ మండల తాసిల్దార్ కార్యాలయంలో వేసవి దృష్ట్యా మర్రిగూడ మండల వివిధ గ్రామాలలో త్రాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చూడాలని ఇరిగేషన్ పలు శాఖల అధికారులతో,ఎమ్మార్వో బి .శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, ఏ ఈ ,(ఆర్ డబ్ల్యూ ఎస్), వెంకటేశ్వర్లు ,(మిషన్ భగీరథ), వ్యవసాయ శాఖ ఏవో సహస్, మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# అంజన్న సన్నిధిలో భక్తుల సందడి



ప్రజా గొంతుక /,మల్యాల మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రలలో ఒక్కటైన మల్యాల మండలం -కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని మంగళవారం భక్తుల రాకతో ఆలయంతో పాటు పరిసరాలు కిటకిటలాడాయి. క్యూలైన్లలో భక్తులతో సందడి నెలకొంది.స్వామివారికి ప్రీతికరమైన రోజులు మంగళ,శని వారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.అధిక సంఖ్యలో భక్తులు పుష్కరినిలో పవిత్ర స్నానం ఆచరించి, తలనీలలు సమర్పించి దర్శించుకుని స్వామివారికి అభిషేకాలు, మొక్కులు చెల్లించుకుంటున్నారు.

